శ్రీమత్పరదేవతాయైనమః.

పీఠిక.

చదువరులారా!

నేనీపద్యములను వ్రాయుటకుఁ గారణము నాకుఁగల చిక్కులే కాని పెద్దకవినని లోకమునకుఁ జాటుటకుఁ గాదు. ఆచిక్కెట్టిదియో యాయీపద్యములయం దచ్చటచ్చట స్ఫుటమగుచునే యుండును గాన నేనిట వేఱుగ వ్రాసికొనవలసినపనిలేదు. వ్యాధిరూపమైనచిక్కునకు నౌషధసేవ చేయవలయునేకాని పద్యములు వ్రాసికొనిన నేమి ప్రయోజనమని కొందఱనవచ్చును. కాని మనపూర్వులు వ్రాసిన రీతి యిది.

"పూర్వజన్మకృతం పాపం వ్యాధిరూపేణ బాధతే।
తచ్ఛాంతి రౌషధైర్దానై ర్జపహోమసురార్చనైః॥"

పూర్వులు సురార్చనమును గడపటిసాధనముగా వ్రాసియుండఁగా మాపరమగురువులు దానికే కొన్నివిషయములయెడఁ బ్రాధాన్యమునిచ్చిరి చూడుఁడు.

మ. పడిసెంబో, తలనొప్పియో, జ్వరమొ సంప్రాప్తించుచో వైద్యులం
దడవన్ లాభముగల్గినన్ గలుగు దుర్దాంతవ్యథాభారముల్
గుడువన్ దాపగుచోనటుండెటఁగితాఁ 'గుయ్యో మొఱో' యంచు నీ
యడుగుల్ వట్టుట యేరుజాపనయనోపాయమ్ము కామేశ్వరీ.

పై వారియుపదేశమునకుఁ దార్కాణగా నాకు నౌషధసేవకంటె దైవతారాధనమే యుపశాంతినిచ్చినది. ఇంతకును భావనముఖ్యము.

"భావనాయదిభవేత్ఫలదాత్రీ మామకం నగరమేవహి కాశీ"

అని యభియుక్తోక్తి. సరియే. మహాకవులగు మయూరాదులు నిరాఘాటపాండిత్యముతోపాటు నిరర్గళవాక్సిద్ధికూడఁ గలవారగుటచే నట్లొనర్చిరుగాక. యేవో రెండు జల్లిపదములనెట్లో జతకూర్చి నేనుగూడ

నట్టిప్రయత్నమునే చేయుదువా? యని యెల్లరును గాకున్నను వృథా కలహాకాంక్షులగు కొందఱు నన్ను నెగతాళి చేయుదురని యెఱుఁగుదును. నన్నెగతాళిచేయువారు చాల సుప్రసిద్ధులు. నేనో,

“వారిపాదరజంబుఁబోలనివాని నన్ను మనుష్యసం।
నారిఁగోరఁగఁజన్నె”

అను తెగలోవాఁడను వారు సంస్కృతాంధ్రపాండితికలవారు. నేనో పొట్టకొఱకై యితరభాషనభ్యసించుచు,

“స్వస్థానవేషభాషాభిమతాః”

అను దానిననుసరించి యెట్లో రెండు తెలుఁగుముక్కలకై యత్నించి కృతార్థతనందనివాఁడను. ఇట్టిస్థితిలోనున్న నన్ను విమర్శించుట యనుచితమని మందలించుట నాపూర్వజన్మపుణ్యముకాక వేఱుండదని భావించుచు సర్వారికి మనః పూర్వకముగా నెల్లపుడు నమస్కరించెదను. “కాకిబిడ్డ కాకికిముద్దు”

అను సామెతనుబట్టి యితరులకు బాగుగ నుండకున్నను నెవని కవిత్వము వానికి బాగుగనుండవలయును. నాకవిత్వముపై దానికి భిన్నముగా నాకే బాగుగనుండదు. దీనినితరులెట్లు మెచ్చుకొందురు. అగుచో మానవలయునే! మానుచో దైవతారాధనమెట్లు? ఊరక వచనరూపమునఁజేయరాదా? పద్యములేల? ఇట్లనేకములు ప్రశ్నలు వచ్చునని నేననుకొనుచున్నాను. ఈపద్యరచన నాకభ్యాసార్థమని తజ్ఞులు నన్ను క్షమింపఁగలరు. ఎన్నఁటికేని మంచికవినగుదునేమోయనియాశ.

“యత్నేకృతేయదినసిద్ధ్యతికోఽత్రదోషః”

ఇంతతో ముగించుచున్నాఁడను.

రామసుబ్బారాయుఁడు.

శ్రీరస్తు.

ఆరోగ్య వేంకటేశ్వర శతకము.

ఉ. శ్రీకరసౌఖ్యసంపదలు చేకుఱునంచు మదిందలంచి స
త్ప్రాకటభక్తిమీఱునటు ప్రస్తుతిసేయఁగనెంచినాఁడ ని
న్నోకరుణాసముద్ర! మహితోన్నత దివ్యపదంబునందఁగా
నీకరుణాకటాక్షమును నిల్పుము, నాపయి వేంకటేశ్వరా! 1

చ. తిరుపతి వేంకటేశ కవిధీవరు శ్రీపదకృష్ణమూర్తినిన్
వరగుణుఁడౌ నృసింహకవి భద్రుని శ్రీయుత రామనాథునిన్
గురుతరభక్తిభావములు గూర్చి భజించుచునుంటి నాత్మలో
గురులనినమ్మినేఁడిపుడు గోరిభజింతును వేంకటేశ్వరా! 2

చ. అనుదినమున్ భజించెద సమంచితభక్తిని దాల్చుచుండి నా
జనకుని రామనాథుని ప్రసన్నదయాపరుఁ రామభక్తునిన్
మనమునమాటిమాటికిని నన్నును నాదగు భార్యనున్ గుమా
రునిపయినుండిచూడుమని ప్రోవుమటంచును వేంకటేశ్వరా! 3

ఉ. మ్రొక్కెదసోమనాథునకు మ్రొక్కెదనిత్యమురామయాఖ్యునిన్
మక్కువమీఱనంజలి సమంబుగఁదాల్చి విశేషభక్తితో
మ్రొక్కెదరామమాంబకును మ్రొక్కెద శ్రీయుతలక్ష్మిదేవికిం
పెక్కినభక్తితోడ నను నెమ్మియిఁజూడఁగ వేంకటేశ్వరా! 4

ఉ. మోదముతోడభక్తిమెయి మ్రొక్కుచునుంటినిదోసిలొగ్గి నా
సోదరునప్పయాఖ్యుని విశుద్ధచరిత్రుని దైవభక్తునిన్
నాదగు మిత్రబాంధవుల నమ్మిభజింతుమదాత్మలోన సీ
వే, దయసూపఁగావలయు వేగమప్రోవుము వేంకటేశ్వరా! 5

ఉ. నాదగుప్రాణమిత్రులను నమ్మిభజించెద నాత్మలోపలన్
శ్రీదయివారసౌఖ్యతతి జేరునటంచుఁ దలంచి భక్తిమె
మోదముగూర్చి నాజనని పుణ్యవతీసతిఁ సుబ్బమాంబనున్
నాదయితామణీయుతుడనై భజియించెద వేంకటేశ్వరా! 6

ఉ. నాకును నాదుభార్యకును నాదగుపుత్రుఁడు వేంకటేశుకున్
బ్రాకటసౌఖ్యసంపదలు బాగుగలేవని మద్గురూత్తమున్
శ్రీకరవేంకటేశ కవిసింధునివేఁడితి భక్తిభావముల్
ప్రాకఁగఁజేసి యాపయిని భవ్యపదంబుగనంపె దీవనల్. 7

మ. తనపుత్రుండటు రోగబాధలకు సంతాపించి స్రుక్కఁగఁజే
యనుదానద్దియ మాయజేయవలెనంచారోగ్య కామేశ్వరీ
యను గ్రంథంబునువ్రాసెనక్కతననే యారోగ్యముఁ గల్గెఁ బు
త్రునకున్ నాకదియందఁజేసెమిగులన్ దోరంపుప్రేమంబునన్.

ఉ. దానినిజూచియంతయు యథావిధిభక్తిఁబఠించితంతఁ బ్ర
జ్ఞానిధిలేకపోయినను గల్గెమనమ్మున మద్గురూత్తమున్
శ్రీనియమంబుదాల్చుచు భజించెదుగోర్కె; యతించితీవిధిన్
దానసుఖంబుగల్గునని తథ్యముసెప్పితి వేంకటేశ్వరా! 9

ఉ. అందినలేఖఁజూచి తమరంతగ ప్రేమరసంబు నాపయిన్
జెందఁగఁజేసి శీఘ్రమె రచించిరి పద్యముతోడ నాశిషం
బందెఫలించెఁగోరికలు హర్షపయోధిని మున్కవెట్టితిన్
డెందమునందు మిమ్మెపుడు దీర్చిభజించెద దైవమోయనన్.

మ. భవదత్యంతకృపారసంబుఁ జిలుకన్ బ్రాప్తించె నారోగ్యవై
భవకాంతుల్, ప్రసరించె బుద్ధి, తనరెన్ భాగ్యంబు, లోలోపలన్
దేవులుల్ బోఁదోడగెన్ సుఖంబుగలిగెన్ దేజస్సు హెచ్చెన్
[వెసన్
నవనీతంబగు నీహృదబ్జమెపుడున్ నాయందునిల్వన్ గదే. 11

శా. భావంబందుననిన్నె సద్గురునిగా భావించి పూజించెదన్
నీవేనన్ను సముద్ధరింపగల సుస్నేహప్రభావంబునన్
బ్రోవంగాఁగలమేటిమిత్రుఁడవు నాపూబోడియున్ మీరలే
దైవంబంచు భజించుచుండెనెడఁదన్ ధర్మంబుగాపాడుచున్.

మ. భవదత్యంతకృపాకటాక్షకల నాభాగ్యంబు నాకబ్బుటన్
గవితాధోరణికొంతనాకు దొరకంగా మిత్రులంగూడి నీ
కవితాసారముగ్రోలుచుంటి నెపుడున్ గాలంబునెట్టంగ, సం
భవమయ్యెన్ గద తెల్విమీరటుల నాపట్టి ప్రకాశింపఁగన్.

శా. నీవేనాదగుదైవమంచు నెదలో నిక్కంపుసద్భక్తితో
భావంబొప్ప భజించుచుంటి నెపుడున్ బ్రోవన్ను మేపారఁగాఁ
బ్రోవంగాఁదగువాఁడ భక్తుఁడను సమ్మోదంబునంజూడుమో
దేవా! తిర్పతి వేంకటేశ్వరగురూ! దీనుండను బ్రోయఁడన్. 14

గీ. గురుఁడుచూపిన త్రోవను నరుగుటే, శు
భంబు శిష్యునకని యెంచి భక్తి భావ
ములను సమకూర్చి వ్రాయంగ మొదలుపెట్టి
నాఁడ సౌఖ్యమ్ముగాంచుచున్నాఁడనిపుడు. 15

గీ. గురుఁడురచియించెననుచు నేనురచన నొన
రింప దొరఁకొనుటకు గర్వరేఖకలన
కాదు, యెంతటివాక్సిద్ధి కలుగకున్న
మూఢ భక్తిచే భగవంతుఁబొగడరాదె? 16

చ. ప్రతిదినముఁ బరాత్పరుల భవ్యుల శ్రీయుత దేవదేవులన్
నతియునునేనునుంగలిసి చక్కఁగఁ గొల్చుచునున్నవారమో
యతులగుణాఢ్య! యైనను సమస్తమునీవని యాత్మలోన నెం
చితినిలువేల్పవౌట నిటు నిన్నుభజించితి వేంకటేశ్వరా! 17

మ. ఇలువేల్పై తగు వేంకటేశ్వరుఁడె వెంతేనిన్ సుఖానందముల్
కలుగంజేయుచు రోగబాధలటు కూలంజేసి మద్భార్యకున్
జలనమ్మొప్పఁగరాని సౌఖ్యమును నిచ్చల్ గూర్చి రక్షింపుమా
బలమున్ ధీబలమున్ వహించియెసఁగన్ బ్రార్థింతునిన్నే మదిన్.

చ. గురులపయిన్ వహించి సమకూర్చినభక్తియనిక్కమేని, నా
గురులనె దైవమంచుదగఁగొల్చిన భావమునిక్కమేని, దు
ర్భరమగురోగబాధలను బాపుము నాదగుభార్యకున్ వెసన్
గురుబలమిచ్చిప్రోవుము నినున్ భజియించెద వేంకటేశ్వరా!

ఉ. నీకృపమాపయిన్ బఱపి నిత్యము సౌఖ్యముగూర్చుభాగ్యముల్
మాకునొసంగిరోగమును మాయఁగఁజేయుము నాదుభార్య వేఁ
బోకలనీదునామమునె ముందుగ భక్తిస్మరించుచుండు, లేఁ
బోఁకలపోవుమార్గమును బోధనసేయుము వేంకటేశ్వరా! 20

ఉ. నాతనయున్ సతీమణిని నన్నును నీకరుణాకటాక్ష వి
స్ఫీతసగౌరవోన్నత విశేషవిలాసరుచుల్ వహించి, సు
శ్రీతనరంగఁబ్రోవుమిఁకఁ జేరి నమస్కృతులిచ్చుచుంటి మి
ష్టే తగురీతిభక్తిమెయి నిమ్ముగఁజూడుమ వేంకటేశ్వరా! 21

ఉ. నీవమదీయదైవమని నిత్యము వేకువ దోసిలొగ్గి సం
భావనఁజేసి భక్తిమెయిఁ బ్రార్థనసేయుచునున్నవాఁడ నో
దేవ! మహానుభావ! వెనుదీయకమానుతులన్ గ్రహించి, మ
మ్మావె, కృపాకటాక్షమున నేపుగఁజూడుము వేంకటేశ్వరా!

చ. తపములుసేయఁగాఁ దగిన దార్ఢ్యములేదు శరీరమందునన్
జపములుసేయఁగాఁదగిన సత్త్వగుణంబునులేదు మాయెడన్
విపులమనఃప్రమోదమున విశ్రుతికెక్కిన నీస్వరూపమే
యెపుడుస్మరించుచుంటిమి, వహింపుమ ప్రేమను వేంకటేశ్వరా!

చ. మొలకలబాధచేఁదనువు పూర్తిగఁజిక్కి మదీయభార్యకున్
బలగుణముల్ క్షయంబుగని ప్రాణముమీఁదనునాసపోయెఁ గే
వలబలహీనమై బ్రదుకు వ్యర్థమటంచును రోఁతపుట్టఁగా
వలవలనేడ్చుచుండెఁ దగు ప్రాపునుజూపుమ, వేంకటేశ్వరా!

ఉ. ఔషధసేవలన్నియును సొంతముగా నడిపించినాను, ఆ
దోషమదెట్టిదో మదికి దోఁచదు వైద్యశిఖామణుల్ సదా
పోషణఁజేయుమందులను బోయుచునుండిరి ప్రాక్కృతంపు దు
ర్దోషముచేనవన్నియుఁ బ్రదోషములైనవి వేంకటేశ్వరా! 25

చ. విసువుజనించెనామనము వేఁగుచునున్నది నాదుభార్యకున్
విసువుజనించెనెమ్మనము భీతికిదావలమయ్యె, మందులున్
విసమగుచుండె ధైర్యమును వీడుచునుంటిమి తోఁచదయ్యెనో
బిసరుహనేత్ర! ప్రోవుమిఁక వేగమ సత్కృపఁ వేంకటేశ్వరా!

చ. సుతుఁడును రోగబాధలకు స్రుక్కుచునుండెను నాఁడునాఁటికిన్
సతియును మిక్కుటంబగువిషాదముచేఁగృశియించుచుండె, నా
మతిచెడిపోయె భార్యకుఁ బ్రమాదమువచ్చునటన్న భీతిచే
నిష్కృతితోఁపదెట్లయిన నీవెశరణ్యము వేంకటేశ్వరా! 27

చ. సతతమువీరికై తగిన చాకిరిచేయగలేక దార్ఢ్యమున్
బతితమునయ్యెనెద్దియును నాకు స్ఫురింపదునాత్మలోనిఁ కే
ద్ది తెఱవు? కాలమెట్టులోగతించుచునుండె భవత్పదంబునం
దతివినయమ్మునన్ బడితి హర్షమొసఁగుమ వేంకటేశ్వరా! 28

చ. తెవ్వులనుమాటలేక గణుతింపఁగఁజాలినశక్తినిచ్చి, యి
బ్భువనమునందు నాచిగురుబోఁడిని నాసుతునిన్ శుభంబుగా
నవిరళసౌఖ్యసంపదల నందఁగఁజేసి భవత్కృపా కటా
క్షవిధులచే నిరంతరముగావుమ శ్రీయుత వేంకటేశ్వరా! 29

చ. ఎవరెదిచెప్పినన్ వినుచు నెంతయు నౌషధసేవసేయుచున్
దెవ్వులుతొయింపలేదని మదిన్ గడుదుఃఖమునందు మున్గుచుం
డి, వలయు ధైర్యమున్ గనక నెట్టుచునుంటిని గాలమెట్టులో
యవిరళసౌఖ్యమీయఁదగదా? యిలువేలుప! వేంకటేశ్వరా!

చ. పతిహితభక్తిచేనెలయు భామిని నాదగుభార్య; నన్ను స
మ్మతిసతిధర్మమున్ విడని మానిని చందముగూడియుండు, స
ద్గతి, పతియన్నదైవమని తప్పకగొల్చెడుసాధ్విగాన శ్రీ
యుతమగు సౌఖ్యసంతతుల నొప్పఁగఁగూర్పుమ వేంకటేశ్వరా!

ఉ. బాలుఁడు చిన్నవాఁడగుట బాలునితప్పులు దల్లితండ్రులే
పాలనచేయుగావలయు వాదముతోఁబనియేలనాకు? నా
బాలునిబ్రోవఁగాఁదగిన బాధ్యతనీపయి నెట్టినాఁడ, నే
లీలనుజూచెదో చెపుమ శ్రేయముగూర్పుమ వేంకటేశ్వరా!

చ. జనకుఁడునున్నకాలమున సర్వసుఖంబులఁబొందినాఁడ, నా
జనకుఁడు స్వర్గమేగఁగ బ్రసవ్యములయ్యెఁ బ్రసక్తులన్నియున్
జనకునిఁబూజసేయుటది సత్యమటంచుఁ దలంచితేని నె
మ్మనమునశాంతిగూర్పుమ ప్రమాదముగావుమ వేంకటేశ్వరా!

ఉ. ఈ వెలుగంగరాని పనులెవ్వియుసేయుటలేదు, చేసినన్
బ్రోవఁగిరానివెవ్వి? యిలఁబుత్రునిగాంచెదు తండ్రిరీతి నా
భావముమాటినన్ దుదకు భారమునీయదిగాన సైఁచి, యే
త్రోవనుబోవుచో శుభము దోడ్పడునెప్పుడు వేంకటేశ్వరా!

ఉ. నీమముతోడ నీపదము నేమది నమ్మి భజించుచుంటి, నా
కేమియు నాశలేదు గమనించిన నా సతియున్ సుతుండునున్
బాములఁ బొందకుండఁగనుమా, యలరోగపు బాధమాన్పుమా
సామము బోధసేయుము ప్రసన్నగుణాకర! వేంకటేశ్వరా! 35

చ. నినుభజియించుచుందు నవనిన్ భయభక్తియుతంబుగా సతం
బును నుతియించుచుంటిని ప్రపూర్ణమతిన్ భవదీయనామమున్
మనమున నీస్వరూపమునె మాటికిమాటికి నిల్పుచుందునో
వినుతగుణప్రభావ! ననువేగరుణింపుము వేంకటేశ్వరా! 36

చ. చదివితి నాంగ్లభాష నటుసాంతముగా పయిఁగొంత తెన్గు నా
సదమల వేంకటేశ కవిచంద్రుని యొద్దఁ బఠించినాఁడ, స
మ్మదమున నారసింహకవిపూజ్యుని శ్రీయుత రామనాథునిన్
వదలక కొంత నేర్చితిని నన్నెటు చూతువొ వేంకటేశ్వరా! 37

ఉ. పంచమవేదమై పఱగు భారతమంతయు నాంధ్రభాషలో
మించి రచించె నంతయును మేలగురీతిని కృష్ణమూర్తియం
చంచితకీర్తిఁ గాంచిన సమర్థుఁడటంచు నుతించినాఁడ, నే
వంచనసేయ నెవ్వరిని వర్ధిలఁజేయుము వేంకటేశ్వరా! 38

చ. తెనుఁగున నద్వైతమబ్బుటకుఁ దీర్చిపఠించితి వారిగ్రంథముల్
మనమున మాటిమాటికి నమస్కృతులిచ్చుచు, వారినామముల్
పనివడి భక్తిభావములు బర్వఁగ జేసి జపించుచుంటి, నే
యనువున నైనఁ బ్రోవఁదగదా? యిలువేలుప వేంకటేశ్వరా! 39

చ. చదువఁగలేదు శాస్త్రములు సమ్మతి నేర్వఁగలేదు వేదముల్
చదువఁగలేదు కావ్యములు చక్కని ధోరణి లేదొకింతయున్
జదివిన విద్య కొంచెమయినన్ భయభక్తియుతంబుగాఁగ నీ
సదమల పాదపద్మమును సమ్మతిఁ బట్టితి వేంకటేశ్వరా! 40

చ. తిరిగితినెల్లదేశముల దిక్కతికేగితి నీదురూపముం
గనిసితి దివ్యతేజము సముంచితభక్తిని మొక్కులిచ్చి, నే
నరిగితి నాదుదేశమునకంతట నీకరుణాకటాక్షముల్
బరఁగుటఁ బుత్రలాభమున వర్ధిలుచుంటిని వేంకటేశ్వరా! 41

ఉ. అంతట నాకుమారుఁగని స్వాంతమునందభిలాషమొంది నీ
చెంతకువచ్చినంతటను చేకుఱెనిట్టి సుభాగ్యమంచు నే
నంతట నీదునామము సమస్త శుభప్రదమంచుఁబిల్చినా
నెంతయు నాకుమారునటులే, యిదిసత్యము వేంకటేశ్వరా!

ఉ. పుట్టినయింటికిన్ మిగుల పుణ్యముగూర్చెను మేలుబంతియై
మెట్టినయింటికిన్ శుభముమీఱనురీతిఁజరించు సాధ్వియై
పట్టిన ప్రాణనాథు పదపద్మమువీడని భామయైదినాల్
నెట్టుచునుండె నాసతిగణింపుమ శ్రీకర వేంకటేశ్వరా! 43

చ. బలమటువచ్చినంతట శుభప్రదమౌనటు నీదునామమం
దలి మధురాక్షరంబులను దప్పక భక్తిభజించుచుండు నా
లలన, యిదేప్రమాణవిధులన్ వచియించితి నిన్నునమ్మితిన్
లలితపదంబుచేరుటకు నన్నెటుబ్రోచెదవో? వేంకటేశ్వరా! 44

ఉ. నాదగుభార్య నీపదమునందునవ్రాలుచు మొక్కులిచ్చుచున్
వేదనబాధచేమిగుల వేఁగుచు స్రుక్కుచునుంటె దైవమా
బాధలుబాపుమాయనుచు భక్తియుతంబుగ మొక్కుచుండె, నీ
వే, దయఁజూపఁగానలయు వేగమ ప్రోవుమ వేంకటేశ్వరా! 45

చ. దినదినమున్ క్షణక్షణము దేపనిగా భవదీయనామమున్
బనివడి భక్తిభావమటు వర్తిలఁజేసిజపించుచుండె, వే
దనముసహింపలేక వరదా! ననుగావుమయంచు నేడ్చుచుం
డె, నయవిధేయ! ప్రోవుమగణించిన పెన్మని వేంకటేశ్వరా! 46

చ. వయసున చిన్నదంచన నబద్ధము లేదొకయింత రోగియున్
జయమును బొందఁగాఁదగు ప్రసక్తియుఁ గాంచగ లేదొకింత, కీ
ర్తియు గడియింపలేదు సుదతీమణి, కావుననిప్పుడైనఁ బ్రో
చి, యలసుభాగ్యసంపదలఁ జేకుఱఁజేయుము వేంకటేశ్వరా! 47

ఉ. నిన్నటునమ్మినీ వెపుడు నేతవు, ధాతవు, కర్తవంచు, లో
నెన్నినవారికందఱికి నిచ్చితివీవు సుఖాభిలాషముల్
క్రన్ననఁబ్రోచినాఁడవు విలాసపదంబును నందఁజేయుచున్
నన్నటుచూతువో సతము నమ్మెద నెమ్మది వేంకటేశ్వరా 48

చ. పతితుఁడ దీనుఁడన్ బరమభక్తుఁడ శ్రీయుత వేంకటేశుఁడే
సతతము దైవమంచు విలసత్పదమిచ్చెడు బ్రహ్మమంచు, శా
శ్వతసుఖముల్ వహింపఁగల శక్తినొసంగెడు దాతయంచు న
మ్మితి నటుగొల్చుచుంటివినుమీ యిదిసత్యము వేంకటేశ్వరా!

చ. పుడమిఁజనించినందులకు భోగములన్ మదిగాంక్షసేయనిన్
విడువఁగరానిభాగ్యములు వేగమయిమ్మని బాధపెట్టనే
నడలుచునుంటి రోగమున నాత్మసుతుండటు బాధఁజెంద ని
ష్ఠను నినువేఁడుచుంటిముదమున్ సమకూర్పుము వేంకటేశ్వరా!

చ. తిరుపతికేగివచ్చితిని దీర్చిభజించితి నిన్ను నాత్మ సం
భరితప్రమోదవీచికల మాటికిమాటికి దూఁగినాఁడ నే
మరకసదాభవత్పదము మానక కొల్చుచునుంటి నాసుతుం
డురయమసౌఖ్యమెప్పుడుగనున్ గృపఁదెల్పుము వేంకటేశ్వరా!

చ. అతిథులువచ్చినన్ మిగుల నాదృతిమైఁదగుపూజసేయనో?
సతతమునీపదాబ్జములు చక్కఁగఁగొల్చుటలేదొ? సత్యప
ద్ధతియె ప్రధానమంచు నటు తద్దయునేగుటలేదొ? యేలొకో
పతినిటు బాధపెట్టెదవు సమ్మతిఁబ్రోవుము వేంకటేశ్వరా! 52

ఉ. నీకరుణాకటాక్షమున నే సుతుఁ డెప్పుడు సౌఖ్యమొందు న
స్తోకముగాని సౌఖ్యతతిదూఁగును భార్యయునాకునున్ సదా
వీఁకజనించునంత నినువీడక నిత్యము భక్తిపెంపునన్
నీకుపచారముల్ సలుపనేర్తుము శ్రీయుత వేంకటేశ్వరా! 53

ఉ. పాపములెన్నియో మునుపపారముగానొనరించినాఁడ, నే
పాపుఁడ మూఢచిత్తుఁడను పావనశీలమదీయభార్య, యే
పాపముఁజేయలేదు పసిపాపఁడు నాదగుపుత్రకుండు, నా
పాపమువారిపై వయిచి బాధలువెట్టకు వేంకటేశ్వరా! 54

ఉ. ఎందఱో నీకటాక్షమున నిమ్మగుజీవితమందుచున్ సుఖా
నందముఁబొందుచుండిరి మనమ్మున నీకృపరానివేళలం
దందగవచ్చునే సుఖము? నందునె మోక్షపదంబు? గాన పే
ర్మిందగనూనిప్రోవుమిఁక వేఁగుచునుంటిమి వేంకటేశ్వరా! 55

ఉ. దానముసేయఁగాఁ దగిన ద్రవ్యమునీయఁగలేదునాకు, స
న్మానముచేగురూత్తముల నైన భజించెడుశక్తిలేదు, ప్ర
జ్ఞానిధియుంగనంబడదు జ్ఞానము పూజ్యము నీపదాబ్జమే
మానకకొల్చుచుంటిఁ జనుమానమునిమ్మిఁక వేంకటేశ్వరా! 56

ఉ. వేఁకువలేచి నీస్మరణ వీడకచేయుచునుంటి నెప్పుడున్
నాకొమరుండు సౌఖ్యమున నాడుకొనందగుభాగ్యమిచ్చుచున్
నాకును నాదుభార్యకు ఘనమ్మగుమోదముగూర్పుమయ్యా, నీ
వే కృపఁజూపకుండిన మఱెవ్వరుప్రోతురు వేంకటేశ్వరా! 57

ఉ. బాలుఁడు మూఁడువర్షముల ప్రాయమువాఁడు శరీరపుష్టియున్
దాలభి ఖుంపలేదు సతతమ్మును రోగము చేఁగృశించుచున్
గాలమునెట్టుచుండె నొకకాలమునందును బుష్టిచేయఁడే
లీలనుగావెదో సుతుని ప్రేమపురాశిని వేంకటేశ్వరా! 58

ఉ. నీదగునాజ్ఞ చేత ధరణిన్ వెలుగొందు సమస్తవస్తువుల్
నీదుకృపావిశేషముననే పవనుండునువీచు నీదయన్
మోదముగల్గు; ఖేదమునుబుట్టును నీదయతప్పినంతటన్
నాదయితామణిన్ సుతుని నన్నెటుచూతువొ వేంకటేశ్వరా!

ఉ. ధీరుఁడవాదిదేవుఁడవు దెల్లముగాఁగనిపించు భూత వి
స్తారములెల్ల నీహృదయసారసమందు, జగంబు నీకృపా
సారముచే వెలుంగు రసషడ్గుణముల్ గనిపించు నీయెడన్
వారకమమ్ముఁబ్రోవఁదగవా? యిలువేలుప వేంకటేశ్వరా! 60

చ. అనయముమద్గురూత్తముల నాత్మభజింతుఁబరోపకార మ
న్ననువెనుదీయనెప్పుడును న్యాయముదప్పను బంధుపూజలం
దును దగుశ్రద్ధఁబూనుదును దోషములెంచెడువాఁడఁగాను, స
ద్వినయమువిస్తరిల్ల నినువేఁడుచునుంటిని వేంకటేశ్వరా! 61

ఉ. ధర్మముదప్పువేళలను దండనసేయఁగరాదెనన్ను నే
కర్మమెఱుంగరాని యలకాంతనువేఁచెదవేల? పుత్రుఁడున్
నిర్మలకాంతిచేనెగడునేయని నిన్నెదఁ గొల్చుచుంటి, దు
ష్కర్మముఁగూర్చఁబోక కృపఁగావుమ శ్రీకరవేంకటేశ్వరా! 62

ఉ. ఇంతగవేఁడుచుంటి నిను నెంతయుఁ బ్రార్థనసేయుచుంటి, నా
యింతియునిన్ను నాత్మభజియించుచునుండెను భక్తిపెంపు న
త్యంతముసూపి, నాసుతుఁడు దార్ఢ్యముగాంచెడుశక్తినిచ్చి, నా
యింతికసౌఖ్యమిచ్చి కరుణింపుమ నన్నిఁక వేంకటేశ్వరా! 63

ఉ. స్వాంతమునందు నీప్రతిమ వర్తిలఁజేసినుతించుచుంటి న
శ్రాంతముభక్తితోడననురాగముసూపుచుమమ్ముఁబ్రోవుమా;
యంతముఁజేయుమాదురితమంతయుఁ గోపముసంహరింపుమా
యింతగవేఁడినన్ గృపయొకింతయురాదొకో? వేంకటేశ్వరా!

ఉ. ఇచ్చితినీదుభక్తులకు నెన్నఁగరానిసుభాగ్యసంపదల్
మెచ్చియొసంగుచుంటివల లెక్కనుమించిన భోగభాగ్యముల్
యిచ్చవహించి సౌఖ్యమటులిచ్చినఁజాలునుమాకు, రోగముల్
చెచ్చెరమాన్పుమాదరికిఁ జేరఁగఁదీయుమ వేంకటేశ్వరా! 65

ఉ. ఏలొకొ నాసతీమణివహింపదు సౌఖ్యమునొక్కకాలమం
దేలొకొ నాసుతుండుగ్రహియింపఁడు పుష్టియొకింతయేని, నా
కేలొకొ ధైర్యముల్ గలుగదెంతయు నీకరుణావిశేష దృ
గ్జాలముమాపయిన్ బఱపి కావఁగరాదొకొ? వేంకటేశ్వరా!66

ఉ. ఆయుపువృద్ధిఁజేయుమని యాదృతిమై నినువేఁడలేదు, నా
కాయువునెంతదాఁక ధరయందునఁగల్పఁజేసినావొ, యా
ప్యాయముతోడ నంతవఱకాయతమైన సుఖంబునిచ్చినన్
హాయిగనుందునాకదియ హర్షమొసంగును వేంకటేశ్వరా! 67

చ. అనయమునీపదాంబుజము ధ్యానముసేయఁగ మానవెప్పుడున్
వినికనరానిపల్కు లవివేకముచేతనునాడఁబోను, చిం
తనమొనరించుచుంటి శుభదాయకమైన భవత్ప్రసక్తి, కా
వుననునుగావుమానతిని బుత్రుని బ్రోవుమ వేంకటేశ్వరా! 68

చ. సలుపుచునుంటి ధర్మగుణ సంగతిఁజూపెడు దేవతార్చనల్
సలుపుచునుంటి న్యాయమనుసంగతిమీఱెడు కార్యముల్ సదా
సలుపుచునుంటిఁబద్యములు సారసనేత్రుఁడవైన నీపయిన్
జలనములేనిసౌఖ్యములు సమ్మతిఁగూర్పుమ వేంకటేశ్వరా! 69

ఉ. ఏదెటులైననిన్ను మదినెంతయునమ్ముచు ధైర్యమూనుచున్
వేదనబాధలన్ సయిచి నిన్నెదనిత్యము సంస్మరించుచున్
మోదముఁజెందుచున్ సుఖముఁ బూర్తిగనిమ్మని భక్తితోగుణా
శ్రీదయివారవేఁడితిని శ్రేయముగూర్పుమ వేంకటేశ్వరా! 70

ఉ. నిన్నెదనమ్మినీపయిని నేశతకంబు రచింపఁబూనితిన్
నన్నెటుచూచి పూర్తియగు సంతటిశక్తి నొసంగిప్రోతువో?
మన్ననసేతువో ప్రియము మాటికినిత్తువో? చెప్పవేఁడెదన్
విన్నపమాలకించి ననువేగరుణింపుము వేంకటేశ్వరా! 71

చ. అఱువదియాఱుపద్యములు వ్యాకులచిత్తముతో రచించితిన్
గరముప్రియమ్ముఁ జేసి నినునమ్మితిగావున సంభ్రమంబుతో
సఱువదియాఱుపైన మనమందున హర్షముపొంగివచ్చె, నీ
కరుణనుగాంచినన్ గొదవకల్గునె? నాకిఁక వేంకటేశ్వరా! 72

చ. శతకమువ్రాయనెంచితిని సత్యముఁజెప్పెద నీకటాక్ష ధీ
ధితిప్రసరించినన్ గలుగదే? తగుశక్తిరచింపఁ బూనినన్
సతతమునిన్నునమ్మిన, లసత్పదమున్ లభియింపదేతుదిన్
యతినముజేసితీగతిని హర్షముగూర్పుము వేంకటేశ్వరా! 73

చ. శతకమువ్రాసినంతట ప్రశాంతముగల్గునటంచు నమ్మితిన్
శతకమువ్రాయఁగాఁదగిన శక్తియు నాయెడ లేదుగాని, స
మ్మతి నినుఁగొల్చినంతట సమంచితధైర్యముగల్గె నీకటా
క్షతతులు చిల్కినంతటఁ బ్రసన్నతగాంచితి వేంకటేశ్వరా! 74

ఉ. భోగముగాంక్షసేయ పరిపూర్ణసుఖంబును కాంక్షసేతు, ను
ద్యోగముగాంక్షసేయను మహోన్నతదివ్యపదంబుగోరఁగా
రాగముసూపెదన్ మిగుల రాగముఁజేసియశంబునేగతిన్
రాఁగలదోయటుల్ మనుపరాదొకో? శ్రీకర వేంకటేశ్వరా! 75

ఉ. భారమునీపయిన్ వయిచి భార్యయుఁబుత్రుఁడును సుఖంబులన్
వారకగాంతురంచు మదినమ్మితి నీశతకంబువ్రాసితిన్
గోరితినింతకాలమునకున్ వరమొక్కటి నిన్ను సౌఖ్యమే
కోరితిగాని వేఱొకటి గోరఁగలేముగ వేంకటేశ్వరా! 76

ఉ. భాగ్యనిధానమూర్తివని భక్తులకెల్లెడ సౌఖ్యలీలలన్
యోగ్యతఁగూర్చువాఁడవని యుత్తమలోకసుఖంబులియ్యఁగా
భాగ్యవిశేషరాశివని ప్రాజ్ఞులు నిన్నటుఁగొల్చుచుంద్రు నా
యోగ్యతమంచిదైన హితమూనుమబ్రోవుమ వేంకటేశ్వరా!

ఉ. నీకృపలేనిజీవితమునే ధరియింపగనేల? యిద్ధరిన్
నీకృపపెంపుగాంచక గణించెడు వేలోకభాగ్యమెద్ది? స
త్ప్రాకటభక్తియుక్తి తనరంగ నినున్ భజియించుచుంటి న
స్తోకములైన సౌఖ్యములఁ దూఁగఁగఁజేయుమ వేంకటేశ్వరా!78

ఉ. సాహసవృత్తిఁబూని పెలుచన్ దనమూనిరచించెనంచు సం
దేహమునుంచఁబోక కృపనింపుమనాపయి నెట్టివేళలన్
ద్రోహముసేయుబుద్ధి మదిఁదోఁచఁగనీయను నెమ్మనమ్మునన్
నీహృదయాబ్జమేకొలుతు నిక్కముసుమ్మిది వేంకటేశ్వరా! 79

చ. శతకముపేరుపెట్టి నినుసంస్తుతిఁజేసెడుభాగ్యమబ్బె, స
మ్మతినిటులైన నీపదముఁబట్టెడు భాగ్యముగాంచినాఁడ, సం
తతము మదీయజిహ్వాపయి నాట్యముసేయుమ కైతమందు స
త్ప్రతిభగడించు భాగ్యమలరన్ సమకూర్చుమ వేంకటేశ్వరా!

చ. ఎఱిఁగియెఱుంగకేయిటుల నెన్నితినిన్నిటు మూఢభక్తిచే
గరమనురక్తిఁబూనిననుఁ గావుమ నాదగుభార్యఁ బ్రోవుమా
వరమొకటిమ్మ నాసుతుని వర్ధిలఁజేయుము పెంపుగూర్చుమా
సురుచిరసౌఖ్యసంపదలు శోభిలఁజేయుము వేంకటేశ్వరా! 81

చ. చదువదికొంతనిచ్చితివి చాలును నాకది తెన్నుకైతమం
దుదగులు బుద్ధినిచ్చితివనూనకృపన్ సుతలాభమొందఁగా
సదయతనిచ్చినాఁడవిఁకఁజాలును భాగ్యకుసౌఖ్యమిచ్చినన్
వెదకినలోటునాకు గనపింపదిఁకెన్నఁడు వేంకటేశ్వరా! 82

చ. అనుపమభక్తితత్పరతమైఁ దగుసేవలు చేయుచుంటి నీ
కనియతిఁ బూని నిన్నెపుడు గోరి భజించుచునుంటి నెమ్మనం
బున భవదీయనామమునఁ బుత్రునిఁ బిల్చుచునుంటి నిచ్చలున్
నినుఁ గొనియాడుచుంటిఁ గరుణింపుము సన్నిఁక వేంకటేశ్వరా!

ఉ. వేయివిధంబులన్ నిను బవిత్రమనమ్మున గొల్చుచుంటి న
న్నోయికుమారఁ యంచు హితమూనుచు లాలనసేయరాదె? యా
ప్యాయముతోడఁ బ్రోవఁగదవయ్య సతీసుతులన్ సుఖంబుగా
శ్రీయము వేగ నాకు దయసేయుము శ్రీపతి వేంకటేశ్వరా! 84

ఉ. వేఁడుచునుంటి నిన్నుఁ గృప పెంపును జూపుమటంచు నాపయిన్
బోడిమియున్ సుఖంబును బ్రపూర్ణముగా దయతోడ నిమ్మ యే
నాఁడును నిన్నుఁ గాదని మనమ్మున సన్యమెఱుంగ; జిహ్వయం
దాడఁగఁ జేయుమా భవదనంత ప్రసక్తిని వేంకటేశ్వరా! 85

చ. సిరియును సంపదల్ గలిగెఁ జేకుఱఁగై తమునందు నేర్పు సు
స్థిరతరసౌఖ్యసంపదలచేఁ దులదూఁగెడు భాగ్యమిచ్చినన్
మఱిమఱి సేయఁ బ్రార్థనలు నాకదియబ్బినఁ జాలు నెమ్మదిన్
మఱవక నిన్నుఁ గొల్చెదను మాటికిమాటికి వేంకటేశ్వరా! 86

ఉ. మాటికిమాటికిన్ సుతుఁడు మాంద్యముచేఁ గృశియించుచుండెనా
బోటియు రోగబాధలకు బూర్తిగ జిక్కె సుఖంబు లేదు; యిం
కేటికి జీవితంబనుచు నెంతయు రోఁత జనించె నాకు, న
న్నేటికిఁ బుట్టఁజేసితొ గ్రహింపఁగనేరను వేంకటేశ్వరా! 87

ఉ. గెంటుచునుంటిఁ గాలమెటొ కిమ్మనకుండ శరీరబాధకున్
మంటలు వెట్టుచుండెఁ గృపమాపయిఁ జూపఁగరాదొ? మంటికిన్
గంటికి నేకధారలొలుకన్ బ్రవహించెడు బాష్పపూరముల్;
జంటను బాపఁగాఁదగదు నా సలోచన వేంకటేశ్వరా! 88

ఉ. పంచమవేదమైయలరు భారతమంతయు బూర్తిచేసితిన్
మంచిఫలంబునీకతన మాకు లభించునటన్న యాశతో
నెంచుచునున్నవారమిటు నెంతయు భక్తినికాసమొందఁగాఁ
బెంచియు బెద్దఁజేసి యిటుపీడఁగన్యాయమె? వేంకటేశ్వరా! 89

ఉ. బమ్మెరపోతరాజకృత భాగవతంబు మదీయభార్యతా
నెమ్మెయిభక్తిభావములు హెచ్చఁగఁశ్రద్ధఁ బఠించెనంతయున్
నమ్మకముంచినీయెడ ననారతమున్ భజియించుచుండె, సౌ
ఖ్యమ్మొలుగూర్చిప్రోచెదవొ యాత్మదలంపుమ వేంకటేశ్వరా!

చ. తిరుపతివేంకటేశ కవిధీరులగ్రంథము లెన్నియూఱులో
కరము నురక్తిఁబూని తమకంబున భక్తిఁబఠించినాఁడ నే
మఱికన్నసింహాసత్కవి సమంచిత గ్రంథములన్ బఠించి నా
నురకవిశేషభక్తిమెయి నోజగదీశ్వర వేంకటేశ్వరా! 91

ఉ. మానిని నీపదాబ్జములె మానకనిచ్చలుగొల్చుచుండు ని
న్నేనయభక్తిభావమున నెంతయు నాత్మస్మరించుచుండె ప
న్నానములియ్యమంచు నిను మాటికిఁగోరదుగాని సౌఖ్యమే
తానదికోర్కెలూరఁగ సదామదిఁగోరెను వేంకటేశ్వరా! 92

చ. కొలిచితిఁబద్యరూపమునఁ గోరికలిరికనెత్తునట్లు నిన్
గొలిచితిభక్తిభావములు గూర్చి సతీసుతులం సుఖంబుగా
నిలిపెదవంచునీదుకృప నిక్కముగాందయసేతువంచు మి
క్కిలియగు యాశలన్ దగులకే నినుఁగొల్చితి వేంకటేశ్వరా!

ఉ. నిద్దురలేదు రాత్రిరి గణించిన నొక్కక్షణంబునైన నా
వద్దకువచ్చి నాసుతుఁడు వల్వలనేడ్చుచునుండు బాధచే
ముద్దియయున్ విషాదమునమున్గుచునుండును నిట్లురోగమా
పద్దశఁగూర్చునాఁడునుమ; వారకప్రోవుమ వేంకటేశ్వరా! 94

ఉ. పద్యములన్ రచింపఁగ శుభంబగునంచు లిఖించినాఁడనే
గద్యమువ్రాయకిట్లు శతకంబురచించి స్తుతించితిన్ గదన్
హృద్యముగాఁగ నీకథలనేపలుమాఱు విశేషభక్తితో
సద్యశమున్ వహించెదు ప్రసక్తినొసంగుము వేంకటేశ్వరా! 95

చ. చదుపదికొంచెమాట నినుసన్నుతిఁజేయ దొసంగులుండు, నే
నదిగ్రహియించియున్ మిగుల హర్షముతో నినుఁగోరి సంస్తుతిం
చెద దోసగుల్ ప్రమాదమునఁజెందిననీవది లెక్కసేయకే
సదమలపేర్మిఁజూతువని సాగితినిట్టుల వేంకటేశ్వరా! 96

చ. తిరుపతివేంకటేశ కవిధీరుఁడుచూపిన మార్గమందునే
నరిగినక్షేమమంచు మనమందుననెంచి రచించినాఁడ, నీ
శ్వరినిస్తుతించి వ్రాసిరటు వారదినాకునుబంపఁగాసదే
తెలుగునసీపయిన్ రచన తెన్నునఁజేసితి వేంకటేశ్వరా! 97

ఉ. వారెటువ్రాసిరో యటులవ్రాసెడు శక్తియులేదునాకు, న
న్వారకవారుప్రోచుటను నన్నెద శిష్యునిరీతినెంచుటన్
వారిపయిన్ వహించు నలభక్తియె నన్నిటుప్రోత్సహించుట
నేరచియించినాఁడ నిదినిక్కమునమ్ముము వేంకటేశ్వరా!

ఉ. వారికృపావిశేషమున వ్రాయఁగఁజాలితి నానమస్కృతుల్
వారికినిచ్చెదన్ మిగుల భక్తివినమ్రతతోడనామదిన్
వారిస్వరూపమేసిలిపి వారలె దైవసమానులంచు వి
స్తారముగాభజించెదను సౌఖ్యముఁగాంచఁగ వేంకటేశ్వరా! 99

చ. వరగుణధాముఁడై వెలసి భవ్యచరిత్రనుగాంచి ధాత్రిలో
వరములనిచ్చువేల్పనుచు భాగ్యనిధానప్రమూర్తియంచు సు
స్థిరతరకీర్తిగాంచుచుఁ ప్రసిద్ధివహించినవానినెప్డు నే
మరక భజించెదన్ చిలకమర్తి నృసింహుని వేంకటేశ్వరా! 10

చ. తెలుఁగున కైతముం రచనఁ దీర్చుచు మార్గముఁ జూపినన్న దన్
దనయుని రీతిఁ జూచి సతతంబు కవిత్వవిశేషధర్మముల్
మనమున కెక్కఁ బోధనలు మాటికి మాటికిఁ జేసి నన్నుఁ బ్రో
చిన యల రామనాథకవిసింధుని గొల్చెద వేంకటేశ్వరా! 101

ఉ. రాజకులక్ష్మిరాశి విభువు రాగము మీఱఁగ గారవించి నా
పైఁ జిలికెన్ దయారసము; వర్ధిల జేయఁగ రత్నమాంబ న
న్నోజ గృహావిశేషమున నున్నతసత్పదమందు నిల్పి వి
భ్రాజితభోగభాగ్యములరన్ దగనిచ్చెను నేంకటేశ్వరా! 102

చ. తనయుని రీతి నన్నద సతంబు ప్రియంబు నుజేసి చూచి, బ్రా
హ్మణులన భక్తియుం గలిగి మన్ననసేయుచుఁ బ్రోచుచుండె స
ద్వినుతయశంబు గాంచె గుణవిశ్రుత రాణియనంగ బేరువ
చ్చెను సుఖమిచ్చి నన్ను దరిజేర్పుము శ్రీపతి వేంకటేశ్వరా!

చ. కొదవనుమాట లేదెపుడు కొల్లపురమ్మున రత్నమాంబ నా
కొదవిన భాగ్యమున్ దినుచు నోజ దలిర్ప శుభప్రదమ్ముగా
ముదమున నున్నవాఁడఁ బరిపూర్ణసుఖంబు నొసంగినంతటన్
వదలక నిన్నుఁ గొల్చెదను భక్తియుతంబుగ వేంకటేశ్వరా! 104

ఉ. దీక్షవహించి వ్రాసితి నిదే శతకంబు భవత్సహాయము
జ్జేక్షణ కోరుచున్నది గ్రహింపుము నాసుతు పేర్మివాక్యముల్
ఈక్షణమే భవత్కృపవహించిన భాగ్యముగల్గెనేని మే
మక్షయసౌఖ్యసంపదల నందినవారమె వేంకటేశ్వరా! 105

శ్రీ శ్రీ శ్రీ శ్రీ శ్రీ

ఓం

శ్రీమత్పరదేవతాయైనమః.

ఆరోగ్య రాజరాజేశ్వరీ శతకము.

శ్రీరస్తు.

ఆరోగ్య రాజరాజేశ్వరీ శతకము.

శా. శ్రీదాక్షాయణి! నీదయాకలనచే క్షేమంబునన్ జూచి, నా
మీదన్ బ్రేమరసంబుఁజిల్కఁ కవనంబే భాగ్యమంచిచ్చుటన్
మోదంబొప్పరచింపఁగల్గితిని సంపూర్ణంబుగానీవనా
కాధారంబనినమ్మియుంటిఁ గనుమంబా! రాజరాజేశ్వరీ! 1

శా. ధ్యానంబందున నీపదాబ్జములె సంభావించి పూజించి స
ద్భావంబందున భక్తినిల్పియెదలోఁ దాత్పర్యమేపారఁగా
నీవేమాతృకులద్దైవమంచు మిగులన్ నేర్పొప్పఁగామ్రొక్కుదున్
సేవన్ జేయుచునున్నవాఁడనెపుడున్ శ్రీరాజరాజేశ్వరీ! 2

శా. ఒక్కొక్కప్పుడు సంసృతిన్ దగిలి మాయోపాయపాశంబులన్
జిక్కుల్ చెందుచు మాయలీలలవడిన్ జీకాకులన్ జెంది, యే
ఫక్కిన్ గానఁగలేని మూఢులగతిన్ బ్రాల్మాలితిన్ దల్లి! వే
చక్కన్ జేయుమనాదుశ్రోవవిధులన్ శాసించి రాజేశ్వరీ! 3

శా. నీవేతల్లివటంచుఁ దండ్రివనుచున్ నీవేగురుండంచు నా
దైవంబంచు సమస్తమంచు నెడఁదన్ దాత్పర్యమొంతేనియున్
దైవారంగ భజించుచుంటి నెపుడున్ రక్షించి ప్రోవంగదే
శ్రీవర్ధిల్లఁగఁజేసిసౌఖ్యమిడుమున్ శ్రీరాజరాజేశ్వరీ! 4

శా. నిన్నే నెమ్మనమందునిల్పి సతమున్ నేర్పొప్పఁబూజించి నీ
సాన్నిధ్యంబునుగోరుచుంటిఁ ద్వరలో సంప్రాప్తుఁగన్ జేసివే
మన్నింపంగదె నాదోసంగులను సంభావించి లాలించుచున్
విన్నాణంబగు నీపదాబ్జభజనంబే సేతు రాజేశ్వరీ! 5

శా. మాయాలీలలఁజిక్కి లేశమును నీమాటన్ స్మరింపంగలే
దాయాసంబును జెందుచుంటివినుమంబా! ధైర్యమన్ మాట నా
కాయంబందున లేదు వేఱగతియున్ గన్పింపదాయెన్ లస
చ్ఛ్రియః ప్రాప్తినొసంగి ప్రోవఁగదవే శ్రీరాజరాజేశ్వరీ! 6

శా. సారాసారవివేకమున్ దెలియఁగా సామర్థ్యమున్ లేదు వి
స్తారంబైనయశంబుగాంచనయితిన్ ధర్మంబుఁజేయంగలే
దారూఢప్రభఁగాంచనైతి మనమందానందమున్ లేదు త
ల్లీ! రాణించెడుజీవితంబొసఁగుమా శ్రీరాజరాజేశ్వరీ! 7

శా. రాణిన్ వేంకటరత్నమాంబజననిన్ బ్రార్థించి సౌభాగ్యసం
ధానంబందితిలోటులేదెప్పుడు సంతానప్రమోదంబహో
నేనందందగు భాగ్యమిచ్చితివి నిన్నే గొల్తునెల్లప్డు, సౌ
ఖ్యానందంబును గూర్చుమింక జగదంబా! రాజరాజేశ్వరీ! 8

శా. నేరంబున్నయెడన్ శమించియెటులో నీవేదయన్ బ్రోచి వి
స్తారంబైనకటాక్షదీధితుల నశ్రాంతంబుఁజిల్కంగ ని
న్నారాధింతుమనంబులోన సతమాహ్లాదంబునందూఁగఁగా
శ్రీరమ్యంబగు సత్పదంబొసఁగుమా శ్రీరాజరాజేశ్వరీ! 9

శా. ప్రారబ్ధంబున దోషముల్ కలిగె సంప్రాప్తించెదానం మహా
దారిద్ర్యంబను వ్యాధిగాన మదిలో ధైర్యంబునున్ బోయె, నా
ధారంబెద్దియులేదు నీదుకరుణాతాత్పర్యమే నాకు శో
భారమ్యంబగు దిక్కు నీశరణమే ప్రాప్తంబు రాజేశ్వరీ! 10

మ. జననంబందినదాదినేఁటిదనుకన్ సంసారమేనమ్మి స
ద్వనితాసౌఖ్యమెశాశ్వతంబనియెదన్ భావించితిన్ మూఢతన్
నినునజ్ఞానముచే స్మరింపనయితిన్ నేరంబుసైపంగదే
యనురాగంబునఁజూడరాదె? జగదంబా! రాజరాజేశ్వరీ! 11

శా. నేనెల్లప్డు విరాగమార్గమున సంధింతున్ గదా నెమ్మదిన్
నేనెల్లప్డువికాసబీజములె సంధింతున్ గదాయిప్డు సౌ
ఖ్యానందంబును గల్గకుండుటకునంబా! కారణంబెద్ది? ని
న్నే నెంతేని భజించుచుంటిమదిలో నెవ్వేళ రాజేశ్వరీ! 12

మ. చదువన్ లేదల వేదశాస్త్రములు సత్సాంగత్యమూలేదు, నీ
పదపద్మంబులెనమ్మినాఁడ సుగుణప్రాప్తంబెటోకూర్చి న
న్నదప్రోవంగదవమ్మనాదొసఁగుమన్నింపన్ గదమ్మా! మునుల్
వెదకంలేనిలసత్పదంబిడుము దేవీ! రాజరాజేశ్వరీ! 13

మ. తపముల్ చేసెడిశక్తిలేదు మదిలో దార్ఢ్యంబులేదెంతయున్
జపముల్ చేయఁగ దానధర్మగుణముల్ సల్పంబ్రయత్నింపఁగా
నిపుడేమాను ధనంబులేని కతనన్ హింసింపఁగారాదు యే
విపరీతంబగు త్రోవఁబోనిపదమే వీక్షింతు రాజేశ్వరీ! 14

మ. జననంబందుట జ్ఞానమందుటయు సంసారంబునందుంట నం
దనులంగాంచుట పెద్దచేయుటయు విద్యాబుద్ధులన్ జెప్పటన్
ధనమార్జించుట పెండ్లిసేయుట యిటే ధర్మంబునేగున్ గదా
నినుఁగొల్వందగుకాలమేది? చెపుమా నిక్కంబు రాజేశ్వరీ! 15

మ. నినుఁగొల్వం సుఖమందఁగాఁగలరు నిన్నేనమ్మిసౌభాగ్య సా
ధనముల్ గాంతురు ధర్మమార్గవిధులున్ దధ్యంబుగాఁగల్గు, నె
మ్మనమందున్ నినుఁబూజచేసినయెడం బ్రాప్తింపదే ముక్తి; నీ
చనవున్ గల్గినవేళలందున సమస్తంబుండు రాజేశ్వరీ! 16

శా. ఇల్లున్ గట్టియొకండు సౌధమును నిర్మించిన్ బరుండున్ సుసం
పల్లాభంబునుబొంది హర్షమును గూర్పంబూనుచుండ్రీనరుల్
కొల్లల్గాగ ధనంబుఁగూర్చుదురుగా కుక్షింభరార్థంబుకై
తల్లీ! నీపదమందుఁజేర్పఁదగదా? ధ్యానింతు రాజేశ్వరీ! 17

శా. ఆచారమ్ములుమంటగల్పి కులధర్మాచారమున్ద్రోసి దు
ర్ధీచాతుర్యబలమ్ములూని తగవందే కాలమున్ బుచ్చుచున్
నీచాత్ముల్ గుణధర్మముల్ విడుచుచున్ స్వేచ్ఛావిహారాత్ములై
యేవోటున్ గనరారిదేమిరసమో? హీనంబు రాజేశ్వరీ! 18

శా. వాదంబందునఁగాలమున్ గడపి సద్వాక్కున్ విసర్జించి స
మ్మోదంబున్ గనలేకధర్మవిధులన్ బోనాడిమూఢాత్ములై
యీధాత్రిన్ నశియించిపోవుదురుగా యేమిన్ గనన్ లేకయే
వాదంబున్ సలుపంగఁబోను జగదంబా! రాజరాజేశ్వరీ! 19

మ. మునులున్ ధర్మపరుల్ విశుద్ధచరితుల్ పుణ్యాత్ములున్ జ్ఞానులున్
గనఁగాలేనిభవత్పదాబ్జమెటులేఁ గాంక్షింపఁగానేర్తు? నో
జననీ! మూఢుఁడ జ్ఞానశూన్యుఁడను సత్సాంగత్యమున్ లేదటై
నను నీపాదముఁబట్టినాఁడ గుణమెన్నన్ జూడు రాజేశ్వరీ! 20

శా. శ్రీలన్ గాంతివహించు నీపదములన్ సేవించుచుండంగ న
న్నేలా? మాటికిమాటిమాటికిని రక్షింపన్ బ్రయత్నింపవో
బాలారత్నమ! నీవదిక్కనుచు నిన్ భావింతు నెల్లప్పుడున్
మేలందందగు సత్కృపాకలన నన్నేలంగదే మ్రొక్కెదన్. 21

శా. ఏపాండిత్యములేదునాకు మనమందీనాఁడుసంతోష మెం
తో పట్టున్ రచియింపఁగల్గితిని నోహానీసహాయంబుచే
లోపంబున్నయెడన్ క్షమించినను నీలోఁజేర్చి రక్షింపవే
ప్రాపై యిందున నందు నంద్రి జగదంబా! రాజరాజేశ్వరీ!22

మ. జననంబందినదానికిన్ ఫలము కాసంతైననేపొందలే
దనిలోఁగుందుచునున్నవాఁడ జననీ! వ్యామోహమగ్నుండనై
తిని నీపాదమువట్టి చెప్పితిగదా తీవ్రంబెటోపోయెఁగా
న నిదానంబున నిన్నుఁగొల్తునెపుడున్ నాయందునీవుండుమా.

మ. భవదత్యంత కృపాకటాక్షకలనాభాగ్యంబుచే తల్లిరో!
కవితాధోరణికొంతనాకు దొరకంగాసద్ధియాధారమం
చెవియో పద్యములల్లుచుంటిఁ బొరపాట్లెన్నెని దొర్లంగదా
యవిలోనెంచక మంచిభావములునాకబ్బన్ ప్రసాదింపుమా.

మ. కరుణన్ లోనవహించి మంచిపనులన్ గావింపలేదెప్డు మే
లరయంగాదగు నీదునామమును జిహ్వన్ నేస్మరింపంగనై
తి, రసోత్పాదకమెప్డు నీవలననేతీపారునంచేనహో
యెఱుఁగన్ జాలని మందభాగ్యుఁడను తల్లీ! రాజరాజేశ్వరీ! 25

మ. తలఁపన్ గుండెలు ఝల్లుమంచుసదరున్ ధర్మంబులన్ ద్రోసిరాఁ
గలసౌఖ్యంబుల కుబ్బుచుందునకటా! కష్టంబులేగల్గువే
ళల డెందంబటుడిల్లపోవుసమతన్ లాలించు భావంబునే
నిలఁగాంచన్ సమకూర్చిపోవఁగదవే యెల్లప్డు రాజేశ్వరీ! 26

మ. సతులున్ బుత్రులు బంధుమిత్రులును సంసారంబులెంచంగశా
శ్వతమా? ప్రాణములుండుదాకధనసద్భాగ్యంబులన్ గాంచఁగా
నతిమోదమ్మున దేవులాడి తమవారంచెంత్రు; ప్రాణంబుపో
వుతఱిన్ గష్టమువచ్చువేళ నొకచూపున్ జూప రెవ్వారలున్.

మ. జగతిన్ బుణ్యముదెచ్చుకీర్తి ధనమున్ సంపాదనన్ సేయలే
దు, గణింపందగు పుణ్యకార్యతతులన్ దొరంపుసద్భక్తితో
తగునట్లేనొనరింపనైతి నకటా! ధర్మంబుఁబోనాడితిన్
చెగుపన్ గాంచితి సత్యమున్ నుడివితిన్ నీతోడ రాజేశ్వరీ!

మ. చదువన్ లేదొకధర్మశాస్త్రమయినన్ సాంతంబుగా శ్రద్ధతో
విదితంబౌనటునీపదాబ్జముల సేవింపంగలేదెంతయున్
మదమాత్సర్యములందుఁ జిక్కువడి నేమంబేమియున్ లేక నీ
పదయుగ్మంబునుబట్టినాఁడఁ గరుణింపన్ రాదె రాజేశ్వరీ! 29

మ. జననంబెత్తినవాదినేఁటివరకున్ సంసారమే శాశ్వతం
బని కాంతారతియేసుఖంబని ధనంబార్జించుటే గొప్పటం
చు నెదన్ మూఢతగాంచిపూనితినటుల్ నోరూరనిన్నిప్డు భ
క్తినిదానంబుననే స్మరింతుననురక్తిన్ జూపు రాజేశ్వరీ! 30

శా. నీవేదిక్కనిగొల్చుచుంటి నెడఁదన్ నిక్కంబుగానమ్మి స
ద్భావంబుల్ దనరార భక్తికలనా తాత్పర్యమున్ బూని నా
దైవంబీవనుచున్ సదాతలఁచెదన్ ధర్మానురక్తిన్ భవ
త్సేవాభాగ్యములిచ్చి ప్రోవఁగదవే శ్రీరాజరాజేశ్వరీ! 31

మ. తనువేశాశ్వతమంచునెంచి ధనకాంతామోహమందున్ దగు
ల్కొని సత్కార్యములాచరింపనయితిన్ లోభక్తిభావంబునన్
నినునెప్డున్ స్మరియింపనైతినకటా! నీనామమేదిక్కటం
చు నెదన్ భావనసేతుఁ బ్రోవఁగదవే శోధించి రాజేశ్వరీ! 32

శా. ప్రాకట్యంబగు భక్తినిన్ గొలిచి సద్భావంబులుప్పొంగఁ నీ
వేకా! దిక్కనినమ్మినాఁడమిగులన్ హృద్వ్యాధినీరూపమ
స్తోకంబైన ప్రియంబుఁదాల్చి త్వరలోఁ జూపంగఁ బ్రార్థించెదన్
నీకారుణ్యమునాపయిన్ బఱపుమా నిన్నెంతు రాజేశ్వరీ! 33

శా. తల్లీ! నీకృపనాపయిన్ బఱపుమా తాత్పర్యమేపార నా
యుల్లంబందున నిన్నుఁ బేర్కొనుచు నోరూరన్ జపంబెప్డు శో
భిల్లంజేయుచు భక్తిమైసతము సంప్రీతిన్ విలోకించి సం
పల్లీలావిభవంబుతోఁ గొలిచితిన్ భక్తుండ రాజేశ్వరీ! 34

మ. కలకాలంబొకరీతినేగుమనుచుఁ గారుణ్యముఁ వీడి, నా
తలపై భారము వెట్టితో సుతసతీ తాత్పర్యమందుఁ మహీ
తలమందుఁ జననంబు వ్యర్థమగుటఁ ధర్మంబె? నీపాదముల్
గొలువఁ గల్గు ఫలంబు నేగతిని నాకుఁ గూడు రాజేశ్వరీ! 35

మ. నను నీమానసమందునుంచి తగు విజ్ఞానంబుదై వారఁగ
న్గొని దీర్ఘాయువొసంగి భాగ్యములరఁ గూర్పంగ మేల్చేసి నా
యనుఁగుఁ బుత్రుని బ్రోచి నా సతికిఁ బూర్ణారోగ్యమీయంగఁ గ
ల్పనసేయంగదె సత్కృపాకలననిఁ భావింతు రాజేశ్వరీ! 36

మ. మతిమంతుండనుగాను యుక్తియును సమ్మార్జింపలేదెంతయుఁ
సతతమ్ముఁ నినుభక్తిఁ గొల్చుటకునైనఁ శక్తియుఁ లేదు న
న్నతిప్రేమఁ గరుణింపరాదె? జననీ! యానందముఁ గూర్చి స
మ్మతిరక్షించినఁ గాని లభ్యమగునే? భక్తిప్రభావోన్నతుల్. 37

మ. కలకాలంబును ప్రేమమూనుచు లసత్కారుణ్యభావంబునఁ
దలపింపఁ దగురీతిఁ బ్రోవుము కృపాతాత్పర్యముఁ దాల్చి నా
వలనఁ నేరములున్నఁ బ్రోవఁదగదా? వారింపఁ గాఁజెల్లదా?
ఫలసంపత్తినిఁ గూర్చి సౌఖ్యములిడఁ బ్రార్థింతు రాజేశ్వరీ! 38

మ. అపరాధంబులు పెక్కు చేసితిని నీస్వాంతంబునందింత ని
ష్కపటత్వంబువహించి పుత్రునివలెఁ గాపాడి ప్రోవంగదే!
చపలత్వంబు త్యజింపఁ జేసి పిదపఁ జ్ఞానాగ్ని కల్పించి యే
విపరీతంబును బొందకుండ జననీ! ప్రేమఁ ననుఁ జూడుమా. 39

శా. విశ్వంబంతకు నీవ కర్త్రి వనుచుఁ విజ్ఞానమే పారఁగా
విశ్వాసంబున నిన్నుఁ గొల్చిన యెడఁ బేర్మిఁ మహోత్సాహులై
యైశ్వర్యంబునఁ దూఁగుచుండ్రు సతమాహ్లాదంబునం దూఁగియో
శశ్వన్మంగళదివ్యరూప! జననీ! శక్త్యంబ! రాజేశ్వరీ! 40

మ. ధనమన్నన్ యశమన్న భాగ్యమనినన్ ధర్మక్రియారంభ మ
న్ననుదానంబనినన్ తపంబనినఁ బుణ్యంబన్నఁ దీర్థంబుల
న్నను సాహాయ్యమనన్ గుణంబనిన నీనామంబటంచున్ వ్రతం
బునభక్తిన్ భజియించుచుంటి జననీ! మోక్షంబు నీయంగదే.

మ. సకలమ్ముల్ త్యజియించి నీపదముగాంక్షన్ జేసి యెక్కాలమున్
వికలంబై నమనంబు వీడి గొలుతున్ వేవేగ మోక్షార్థులన్
సుకవిత్వంబు నొసంగి సత్కృపమునన్ సూత్రించి రక్షింపుమా
సకినిన్ బుత్రుని బ్రోవుమా సదయతన్ శాసించి రాజేశ్వరీ! 42

మ. ధనమార్జించుటె గొప్పయంచు సతమున్ ధర్మంబు సత్యప్రవ
ర్తనమున్ వీడి ధనాశలోఁ దగులుచున్ బాపిష్ఠకర్మంబునన్
దనవర్ణాశ్రమమార్గముల్ విడుచుటే ధర్మంబటంచెంచి ని
న్ననయంబున్ భజియించుచుంటి జగదంబా! రాజరాజేశ్వరీ!

మ. అనయంబున్ విషయంబులందమనమందాసల్ పిసాళించి స
జ్జనసాంగత్యము వీడి ధర్మగుణమున్ సత్యంబునున్ రోసి దు
ర్జనసాంగత్యమె కాంక్ష చేసి తిరుగన్ రాదెప్డు సంశుద్ధ వ
ర్తనమందున్ జరియించు బుద్ధి సమకూర్పన్ రాదె? రాజేశ్వరీ!

శా. జ్ఞానం బెంతయు లేదు వేదగుణమున్ శాస్త్రంబులున్ నేర్వత్తే
దానందంబగు బ్రహ్మరూపమయినన్ స్వాంతంబునం దెంచనొ
తో నింద్యంబగు ఘోరకార్యముల నెన్నో సల్పినాఁడన్ ననున్
జ్ఞానంబందగఁ జేసి ప్రోవఁదగదా? జ్ఞానాంబ! రాజేశ్వరీ! 45

శా. అంబా! నీకరుణాకటాక్షమెదలో నాశింతు నెక్కాలమం
దుం బాటింతు భవత్పదాంబుజమె నన్నుం ధన్యునిన్ జేసెనం
చుం బాల్యంబుననుండి నిన్ను గొలువన్ జొబ్బిల్లు నాకోర్కె; సౌ
ఖ్యంబందందగు భాగ్యమిచ్చి కనుమంబా! రాజరాజేశ్వరీ! 46

మ. కలలందైనను నీస్వరూపమునె యేకాలంబుఁ గాంక్షింతు ధీ
బలమియ్యన్ ననుఁబ్రోవరాదె? సుఖసౌభాగ్యంబు నేఁగాంచ స
త్కళలన్ జిమ్మ కృపారసంబుఁ జిలుకన్ గా నేమిలోటుండు? భ
క్తులకే లేనిఫలంబె వారికయి జేకూర్పంగ? రాజేశ్వరీ! 47

శా. సంసారంబతినీచమంచెఱిఁగియున్ జ్ఞానస్వరూపాత్మలే
సంసారంబనుమాయలో మునుఁగుచున్ జాలించుకోలేక ప్ర
ధ్వంసాభావమునందు మూఢులగతిన్ ధర్మంబుఁ బోనాడియే
హింసల్ చేయుటకైన జంకరుకదా? యిట్లేల? రాజేశ్వరీ! 48

మ. ఇలువేల్పంచును నిన్నుఁ బట్టితిని నన్నే దారి రక్షించెదో?
బలమియ్యన్ యశమియ్య భాగ్యతతులన్ బ్రాప్తింపఁగా నియ్య ని
చ్చలు సేవించెద నీపదాబ్జములమిన్ సామర్థ్యమున్ బూని, నీ
కళయే యెద్దడయంచుఁ గొల్తు నెపుడున్ గాంక్షించి రాజేశ్వరీ!

మ నినునేనమ్మినదాది సర్వసుఖముల్ నేర్పున్ యశంబున్ ధనం
బును భాగ్యంబును దివ్యభోగతతులున్ మోదంబుఁ
[బూద్యత్వమున్
ఘనమౌ తెల్వి కవిత్వసంపదలు వేడ్కన్ గూర్చి రక్షించినా
వని నేనెంచెద నాత్మలోన జగదంబా! రాజరాజేశ్వరీ! 5

శా. ప్రారబ్ధంబది తప్పదెవ్వరికి నీప్రాపున్ లభింపంగఁ ద
ద్భారంబంతయుఁ బోవు సౌఖ్యతతులున్ బ్రాప్తించు నీపైనిఁ నా
ధారంబుంచితి నీయనుజ్ఞ నెపుడున్ దాటం బ్రయత్నింపనా
నేరంబుల్ శమియించి ప్రోవుమననున్ శ్రీరాజరాజేశ్వరీ! 51

మ. చిరకాలంబు ననుండి నెమ్మనములో శ్రేయంబటంచెంచి నీ
చరణారాధన సల్పుచుంటి సతమున్ సౌఖ్యాంబువారాశిలో
దిరుగంజేయుము నీపదాబ్జయుగమందే సల్పు మోయంబ! స
త్వరమే మోక్షవిధానమిచ్చి మనుపన్ దప్పేమి? రాజేశ్వరీ! 52

శా. అంబా! నీవిలువేల్పవంచు మనమందానందముం బూని ని
న్నుంబూర్ణంబగు మానసంబున భజింతుం గాదె సద్భక్తిమ
మ్ముంబోషింపకతీరదమ్మసతతమ్మున్ మ్రొక్కుచున్నాము మా
కుంబూర్ణాయువొసంగరాదె? రసముం గుప్పించి రాజేశ్వరీ! 53

శా. మోదంబొప్ప భవత్పదాబ్జయుగమే మోక్షంబునియ్యంగ నా
దాదైన్యంబు నమాన్పి నీదుకృపయందం జాలునంచెంచి ని
న్నే దైవారభజించుచుంటినెపుడున్ హెచ్చైనసద్భక్తితో
ఖేదంబుం ఘటియింపకింక యనురక్తిం జూడు రాజేశ్వరీ! 54

శా. ఎన్నంజాలుదునీపదాబ్జయుగమే యెన్నాళ్ళకైనన్ ననున్
మన్నింపంగదెమాటిమాటికిని బ్రహ్మానందమా నీదు పే
రెన్నంజాలు మదీయజిహ్వ; యెటులో యేలంగదేమమ్మ నీ
కన్నం దిక్కుమరేది? సత్కృపయుఁ జిల్కం రాదె? రాజేశ్వరీ!

శా. నావంశంబునకీవు వేల్పువనుచున్ నావారుసద్భక్తులున్
దైవారన్ భజియింత్రునిన్ను సతమున్ ధర్మానురక్తిం ధరిం
చీవే ప్రోవఁగలేని కాలముల యందెవ్వారు దిక్కౌదురో
ప్రోవంజెప్పుమ ధర్మమార్గవిధులన్ బూజింతు రాజేశ్వరీ! 56

మ. భయమొక్కింతయులేకనిన్నెపుడునాస్వాంతంబునందుంచి, మేల్
నయభక్తుల్ ప్రచురింపఁజేసికొలుతున్ లక్ష్యంబుచూపించి ని
శ్చయమీసంగతినన్నెటో మనుపుమా సౌఖ్యంబులన్ గూర్చి బల్
జయమందందగు భాగ్యమిచ్చి దయతోఁ జాముండ! రాజేశ్వరీ!

మ. వనితాసంగమె మోక్షమంచు నెదలో భావించి మూఢుండనై
జననీ! నిన్ను భజింపలేదెపుడు సత్సాంగత్యమున్ జేయలే
దనయంబున్ దగుకాంక్షతోడ సుతసత్యానందమత్తుండనై
వినయంబొప్పవచించినాఁడ నిజమున్ బేర్కొంటి రాజేశ్వరీ! 58

మ. జయమందం గలనంచు బుద్ధికలనా సామర్థ్యమున్నంత నీ
పయిభక్తిం బ్రకటించినిన్నుదను సంభావించుచుంటిం బరా
జయముం గూర్పకు నేనొనర్చుపనులం జ్ఞానాంబ! చిద్రూపిణీ!
భయభక్తిం నినుఁగొల్చుచుంటి జగదంబా! రాజరాజేశ్వరీ!

శా. ఎన్నోనోములునోచినాఁడ ధరయందెన్నో వ్రతంబుల్ సయం
బెన్నం జల్పితి దానధర్మగుణమందెంతేని యాసక్తి నిం
కెన్నో చేసితి నీపదాబ్జయుగిమే యేపారు సద్భక్తితో
నెన్నంజాలుదు నెల్లవేళలను నిన్నేనమ్మి రాజేశ్వరీ! 60

శా. స్వాంతంబందుననిన్నునమ్మి గొలుతుం శాంతంబునియ్యంగదే?
సంతాపంబును జెందకుండమిగులం సౌఖ్యంబుగాంక్షించి ని
న్నెంతో భక్తిమెయిం భజించెదసదా, యీబీదభక్తుం వెసం
జింతల్మాన్పుచునెట్లొ ప్రోవఁదగదా? శ్రీరాజరాజేశ్వరీ! 61

శా. ఆయుర్దాయమునిమ్మటంచు నినునేనాశింపలేదెప్డు నే
యాయాసంబునులేని జీవితమునందాసల్ పిసాళించి మ
జ్జాయాపుత్రులఁగూడి నీదుపదముం సద్భక్తితోఁగొల్చితిం
సాయంబిచ్చి కృపాకటాక్షగరిమం నన్గాచు రాజేశ్వరీ! 62

శా. నిన్నేనమ్మిచరించుచుంటి నెడఁదం నిన్నే భజింతుం సదా
నిన్నే నెన్నరియింతు నిన్నుసయముం నేర్పొప్పఁబూజించెదం
నిన్నుం నమ్మినవారికెట్టిభయముం సిద్ధింపదెవ్వేళలం
నిన్నుం నమ్మనివారికెప్డు భయముం జేకూరు రాజేశ్వరీ! 63

మ. శతకంబుం రచియింపఁబూనితినటో సామర్థ్యమున్నంత స
మ్మతితో వందనముల్ గ్రహించి కరుణింపం రాదె? యొక్కింత
స్సతిభక్తిం భజియించుచుంట నిజమైనం నీదయం వేగఁజి
ల్కి లదాసందరసాబ్ధిలోఁదనుపుమా ప్రేమించి రాజేశ్వరీ!

శా. పద్దెమ్ముల్ రచియించినాడనెటులో ప్రారబ్ధకర్మక్షయం
బిద్దానన్ సమకూరునంచు సుఖమందిచ్చల్ పిసాళించి నీ
యొద్దన్ వ్రాలితి నెట్లు ప్రోచెదవొ! ప్రత్యూహంబులన్ బాపి నా
ముద్దున్ దీర్చి క్షమించి ప్రోవఁదగదా? మోక్షార్ధి రాజేశ్వరీ! 65

శా. నీకారుణ్యము మాపయిన్ జిలికినన్ నీకేమిలోటుండు? న
స్తోకంబై తనరారు సౌఖ్యతతులందున్ దూఁగఁగాఁ జేసి స
త్ప్రాకట్యంబగు కీర్తికాంతకలనా భాగ్యంబుఁ జేబట్టఁగా
వీఁకన్ బాలన చేసి ప్రోవఁదగదా? వేవేగ రాజేశ్వరీ! 66

శా. అమ్మా! నిన్నెదనమ్మి నీదుపదమే నంద్యం బ్రయత్నింతుఁ బా
పమ్ముల్ నాశముఁ జేసి రోగభయమున్ బాపంగదే? నిత్యసౌ
ఖ్యమ్ముల్ గూర్పుమవేగ మోక్షతతులన్ గల్పించి రక్షింపుమా
మమ్ముల్ నీపదమందు నిల్పి జగదంబా! రాజరాజేశ్వరీ! 67

శా. అంబా! నీదగుమాయలీల లెఱుఁగన్ స్వాంతంబునం దెంతొ నే
మంబున్ జొన్పి భజించు యోగికయినన్ మల్లాడినన్ గాని శ
క్యంబున్ గాదను వేళలందు నెటులేనందన్ బ్రయత్నింతు? మో
క్షంబీవే సమకూర్పఁగావలెసుమా శక్త్యంబ! రాజేశ్వరీ! 68

శా. పక్షంబుల్ తెగిపడ్డపక్షికరణిన్ బ్రాల్మాలియున్నాఁడ నీ
శిక్షాసూత్రము చాలునింక నయినన్ క్షేమంబునన్ జూచినన్
రక్షింపంవలె నీకటాక్షతతులన్ నాపై నినిల్పంగదే
వీక్షింపంగదె సౌఖ్యమిచ్చి మిగులన్ బ్రేమించి రాజేశ్వరీ! 69

శా. నీరూపంబు దలంతు నే నెపుడు నిన్నే ధ్యానమున్ సేతు దై
వారన్ గాగల భక్తియుక్తితతులన్ భాసిల్లఁగాఁ జేసినః
నీరన్ ముంచిన పాలముంచినను నిన్నే నమ్మితిన్ తల్లి! నా
భారంబీవె భరింపఁగావలయు నంబా! రాజరాజేశ్వరీ! 70

శా. నీపేరుంజెద నాదుబిడ్డలకు నిన్నేనమ్మినాఁడన్ జుమీ
నాపై నీకరుణాకటాక్షతతులందన్ జేయుమో తల్లిరో!
నీపాప్రిపున్ గనలేనిజీవితమునందే సౌఖ్యమబ్బున్? వెసన్
పాపంబున్ నశియింపఁజేసి కనుమా, జ్ఞానాంబ! రాజేశ్వరీ! 71

శా. ఏవేదంబుఁబఠింపనైతి నెపుడున్ హృద్యంబుగా శాస్త్రబో
ధావిర్భావనిదానముల్ తెలియలేనైతిన్ లవంబేని, నీ
సేవాసక్తియెదిక్కునాకు దోసఁగుల్ శిక్షించి మన్నించి న
న్నీవేరక్షణసేయఁగాఁదగును జుమ్మీ! రాజరాజేశ్వరీ! 72

మ. దినముంజిత్తము పల్లవింప భయభక్తిన్ జూపి నీనామమే
మననంజేయుచునుంటి నెల్లపుడు బ్రహ్మానందమున్ బొందఁగా
నినుఁబూజించుచునుంటి నీపదములే నిక్కంబుగానమ్మితిన్
మనమందున్ గల కోర్కెతీర్చి గనుమంబా! రాజరాజేశ్వరీ! 73

మ. తనువాబుద్బుదమెంచిచూడ, నిలలో తథ్యంబుగానిల్చునే
ధనమైనన్ సిరులన్నశాశ్వతములా? ధాత్రీతలంబందునే
మనియాశల్ పెనగొందునెమ్మనమునందంబా! నినున్ నమ్మి చే
సినసేవల్ గనుపించునిత్యమనుచున్ శ్రీరాజరాజేశ్వరీ! 74

మ. జననంబెత్తినవారికెప్పుడయినన్ జావంగధర్మంబునేఁ
జనువారిన్ గని దుఃఖమొందనెపుడున్ సత్యంబుగాఁజెప్పెదే
యనుమానంబునులేక వారికయి యాయాసంబులన్ జెందుటల్
చెనఁటుల్ చేసెడు మార్గమిద్ది నిజమో శ్రీరాజరాజేశ్వరీ! 75

మ. భవదుఃఖంబులుపాపుమంచుమిగులన్ బార్థించుచుంటిన్ సదా
భవసంస్తుతిఁజేసిజేసి యెటులో పాపంబుదగ్ధంబుఁజే
సి, వివేకంబగుమార్గమందరుగఁగాఁ జేయుంగఁ గారుణ్య దృ
ష్టివిశేషంబును నాపయిన్ భజుపుమా శ్రీరాజరాజేశ్వరీ! 76

మ. మునునేఁజేసినపాపమెంతగలదో! పుణ్యంబులేదో! లవం
బును, మోహాంధుఁడనై వివేకవిధులన్ బోనాడితిన్ గాక, యీ
జననంబందున దుఃఖముల్ గలుఁగునే? జ్ఞానమ్ముతో నిన్నుఁగొ
ల్చి, నయంబందఁగఁజేయుమింకనయిరన్ శ్రీరాజరాజేశ్వరీ! 77

మ. నిగమార్థంబుననేర్వనైతినెపుడున్ నిన్నేనుబూజించి మొ
క్కఁగలేదెప్డు వికాసమొందనయితిన్ గాలంబు వ్యర్థంబుగం
దగనెట్లన్ బ్రమతింపనైతినిపుడో తల్లీ! నినున్నమ్మితిన్
సుగమున్ గల్పనసేయుమా సదయతన్ శోభిల్ల రాజేశ్వరీ! 78

మ. నినుహృద్వీధినినిల్పిభక్తిశతులన్ నేప్రొప్పవిప్పించి, వే
ననయంబున్ భజియింపమానసముగదా, యాలస్యమింకేల? చే
సినపుణ్యంబునకైనమెచ్చి శుభముల్ చేకూర్పరాదా? సుఖం
బనువొందన్ దనరారునట్లు జగదంబా! రాజరాజేశ్వరీ! 79

మ. తనువెన్నాళ్లుధరాతలంబుపయినన్ దథ్యంబుగానిల్చునో
ననునందాఁక మహాభయంబుగనకుండన్ జేయుమో తల్లి! నా
కు, నుపాయంబునుజూపి, యానెరుకనిన్ గొల్తున్ నయంబొప్పజే
సినచిత్తంబుననిల్పిప్రోవఁదగదా శ్రీరాజరాజేశ్వరీ! 80

మ. లలితంబైన భవత్పదాబ్జయుగమున్ లక్ష్యంబుతోఁబట్టి ని
చ్చలుబూజింతునయమ్మ సంగనిదియే సాక్ష్యంబునిచ్చున్ గదా
యిలలోసౌఖ్యముగాంచు జీవితముసందేహం గటాక్షించియా
వలనీదివ్యపదంబునిమ్ము జగదంబా! రాజరాజేశ్వరీ! 81

మ సతతాచారవిధానధర్మయుత సత్సాంగత్యమున్ సత్యమున్
ధృతియున్ భూతదయాపరత్వవిధులన్ తేజంబునున్ దెల్వియున్
మతియున్ శాంతమునోర్పుధ్యానమునుసన్మాన్యప్రకాండంబులం
దతుకన్ జేయుమునామబుద్ధిజగదంబా। రాజరాజేశ్వరీ! 82

మ. పలుజన్మంబులనందిపుట్టుచుపనుల్ బ్రారబ్ధకర్మంబులన్
బలుపాపంబులఁజేసిపై నయమునున్ బాధింపఁగా నేడ్చినన్
నలుసంతైననులాభముండమగదా న్యాయంపుమార్గంబునం
దెలిమిన్ బోయెడురీతిఁజేయుటకుఁ బ్రార్థింతున్ నిన్ దల్లిరో!

మ పరమంబై రసవత్తరంబునయి సంపత్సారమై శ్రేయమై
నిరతానందమునై వినిర్మలమునై నిత్యంబునై భవ్యమై
సరసంబై మధురంబునై నెగడు సత్సారంబునీపాదమున్
గరమొప్పన్ భజియింతు మోక్షపదమున్ గాంక్షించిరాజేశ్వరీ!

మ. ప్రమదంబొప్పభజింతు నిన్ను నెదలో భక్తిప్రభావమ్ముతో
నమరేంద్రాదులునైననిన్ దెలియలేరన్నన్ మరెవ్వారు, నీ
మనుజుల్ నిన్నెఱుఁగంగఁజాలుదురు? పాపంబందబోధించుచున్
మమునీసత్కరుణాకటాక్షగరిమన్ రక్షింతో? రాజేశ్వరీ! 85

శా. ఆరంభించినకార్యముల్ పొసఁగునట్లానందమున్ గూర్చి నా
భారంబంతయునీవగైకొనుచు సంభావింపుమమ్మా! భవ
త్కారుణ్యామృతవృష్టిఁజిల్కినయెడన్ గార్యంబులీడేరు, పా
పైరక్షింపవె నాప్రయత్నములనంబా! రాజరాజేశ్వరీ! 86

శా. నీపాదస్మరణంబుమాననెపుడున్ నిన్నే భజింతున్ సదా
నాపై ప్రేమరసంబుఁజిల్కకనుమా నన్నువ్రకాపాడి, నా
పాపంబుల్ నశియింపఁజేసి కృపతన్ బాత్రంబుగల్పించుచున్
బ్రాపై రక్షణసేయుమిష్ట, జగదంబా! రాజరాజేశ్వరీ! 87

శా. దేవీ! పాపములేనొనర్చితిని భీతింజెంది నీపాదముల్
సేవింపందలపోసినాఁడ దోసఁగుల్ శిక్షించినాపైఁగృపా
పారీణామృతమింతఁజిల్కియెడఁదన్ లాలించి రక్షించి ప్రే
మావిర్భూతవరంబునిమ్ము జగదంబా! రాజరాజేశ్వరీ! 88

మ. ననుఁబోషించెడుతల్లివీవయనుచున్ నాతండ్రివంచున్ గురుం
డనుచున్ జ్ఞానపదార్థమంచు నిరతంబావందసంధాయివం
చు నెదన్ భక్తినిదాల్చినిన్నుఁగొలుతున్ శుద్ధాంతరంగమ్ముతో
ననురక్తిన్ వహియింపుమింక జగదంబా! రాజరాజేశ్వరీ! 89

శా. తానంబుల్ వ్రతముల్ తపంబులు మహాధర్మంబులున్ దీర్ఘసే
వానిష్ఠానియమంబులైన నొనరింపన్ లేదు మూఢాత్ముఁడన్
నానాపాపములేనొనర్చితిని విజ్ఞానంబునున్ లేక నీ
వే, నన్బ్రోవవలెన్ జుమా సదయతన్ బ్రేమించి రాజేశ్వరీ! 90

శా. నీకారుణ్యమునాపయిన్ జిలికినన్ నిత్యోదయంబందెదన్
నీకున్ నిశ్చలభక్తిసేవతతులన్ నేర్పొప్పఁగాఁజేసెదన్
నాకోర్కెల్ నెఱవేర్పుమింక దయతో నన్నిప్డురక్షింపుమా
ప్రాకట్యంబగుసౌఖ్యమిమ్మ! జగదంబా! రాజరాజేశ్వరీ! 91

మ. త్వరలో నాదగుకోర్కె సత్ఫలమునొందన్ జేయుమోతల్లి! స
త్కరుణన్ దాల్చిభజింతునిన్ను నెదలోఁదాత్పర్యమున్ జూపి, స
ద్వరమొక్కండొసఁగన్ నుతించి జననీ! ప్రార్థించుచుంటిన్ నిరం
తరమున్ నాపయినీకృపన్ జిలుకరాదా? రాజరాజేశ్వరీ! 92

శా. ఏసామర్థ్యములేదునాకు నెటురక్షింపన్ బ్రయత్నింతువో?
యీసంసారముఁగన్నరోఁతగలుగున్ హేయంబటంచెంచెదన్
నీసాన్నిధ్యమునిచ్చిసాయమిడి నన్నీవేసతంబున్ వృథా
యాసంబున్ వహియింపకేమనువుమంబా! రాజరాజేశ్వరీ! 93

శా. సేవింతున్ భవదీయపాదయుగమున్ క్షేమంబటంచెంచుచున్
దేవీ! నిన్నెదనమ్మినాఁడ ననురక్తిన్ జూపి రక్షింపుమా
నీవుండన్ భయముండబోదెపుడు సందేహంబునున్ లేదు త
ల్లీ! వైళంబదయన్ వహింపఁదగదా? శ్రీరాజరాజేశ్వరీ! 94

శా. నీతో సత్యముఁ జెప్పినాఁడ నెడఁదన్ నిన్నే జపింతున్ సదా
యోతల్లీ! కరుణాకటాక్షమునకున్ యోగ్యున్ననుం జేసి నీ
చేతోవీధిఁ దలంపరాదె? దోసఁగుల్ శిక్షించి పేర్మించి ని
న్నే తాత్పర్యవిధిన్ స్మరింతు నెపుడున్ నేర్పొప్ప రాజేశ్వరీ! 95

శా. నాయందున్ దోసఁగున్న కాలములయందాజ్ఞన్ బ్రవర్తించి, య
న్యాయంబున్ దొలఁగించి న్యాయవిధులన్ నాయందు వర్తింపఁగాఁ
జేయన్ లేవె? మదీప్సితంబు త్వరలో సిద్ధింపవన్ బోవరా
దా? యమ్మా! వరమొక్కటిచ్చు జగదంబా! రాజరాజేశ్వరీ!

మ. ఉదయంబందున లేచి కొల్తునిను నుద్యోగంబునున్ జేసి నా
మదినిన్నే భజియింతు నెల్లపుడు సన్మానించి పూజించి యిం
పొదవన్ జూడు మనీకు మ్రొక్కెదను బ్రత్యూహంబులందున్ వెతల్
విదళింపన్ గదె నీకటాక్షగరిమన్ బేర్మించి రాజేశ్వరీ! 97

మ. హృదయాంభోజమునందు నిన్నెపుడు ధ్యానింతున్ నయం [బొప్పఁగా
విదితంబై సవివేకమున్ గలిగి నీవేదిక్కటంచెంతు నీ
పదమున్ బట్టి భజింతు నిశ్చలమతిన్ భావించెదన్ దైవమం
చెదలో నెంచి సతంబు మ్రొక్కెదను రక్షింపంగ రాజేశ్వరీ! 98

శా. అజ్ఞానంబునఁ జేయు దుష్కృతములెన్నైనన్ శమింపన్ దగున్
విజ్ఞానంబును బోధఁ జేయు మెటులో వేవేగ రక్షించి, నీ
యాజ్ఞన్ మీఱెడువాఁడఁగాను దయతో నాలింపుమా, మామకా
వజ్ఞల్ సైఁపుమ తల్లి వోలె జగదంబా! రాజరాజేశ్వరీ! 99

శా. పెద్దల్ చెప్పిన త్రోవఁబోయితిని నేవిజ్ఞానమున్ గాంచితిన్
విద్దెల్ కొన్ని గ్రహించితో పయినినున్ వేఁగన్ దగన్ బూనుచున్
దద్దన్ గొల్చుచునున్నవాఁడ సతమున్ ధర్మంబుఁగాపాడి, నీ
వద్దన్ సంవసియింపఁ జేయుమిఁక సంబా! రాజరాజేశ్వరీ! 100

మ. అరవిందోత్పలపారిజాత సుమకుందాశోక పుష్పంబులన్
వరలీలన్ గొనితెచ్చి భక్తియు మహాభాగ్యంబుఁ జేకూఱఁగా
కరపాళిన్ ఘటియించి పాదముల మ్రొక్కన్ వేగ పూజించెదన్
సిరులన్ సౌఖ్యమునిచ్చి కావుమమమున్ శ్రీరాజరాజేశ్వరీ! 101

శా. భక్తిన్ గాంచి భజించుచుంటి నెపుడున్ భావంబులుప్పొంగ, నా
శక్తిన్ జూపితి నీకటాక్షగరిమన్ సత్యంబునేఁ జెప్పితిన్
ముక్తిన్ గాంచెడు మార్గమందరుగఁగాఁ బోనిమ్ము మద్బుద్ధి, నా
వ్యక్తిన్ పద్యము వ్రాయు భావమును మార్పన్ రాదు రాజేశ్వరీ!

శ్రీమత్పరదేవతాయైనమః.

యోగ్యతా పత్రములు.

కడియము,
తూర్పుగోదావరిజిల్లా,
15–12–30.

శ్రీ వాజపేయయాజుల రామసుబ్బారాయుఁడు బి. యే. గారిని నేను జాలనాళ్ళ నుండి యెఱుఁగుదును. ఈయన రాజమండ్రిలో యల్. టి. కి వచ్చినప్పుడు వీలైనపుడువచ్చి నావద్ద విద్యారహస్యముల నభ్యసించుటచే మఱియు విశేషముగా నెఱుఁగుదును. అంతకు మున్నీయన మాకు ఏకలవ్యశిష్యుఁడేయైనను పై కారణముచే ప్రత్యక్షశిష్యుఁడుకూడనై యున్నాఁడు. భగవద్గీతావ్యాసంగమొనర్చి యందుఁ జక్కఁగాఁనుత్తీర్ణుడై బహుమతిని పొందియున్నాఁడు. విద్యావిషయమున నీయనకెంత యోగ్యత యున్నదో అంతయు వినయాది సుగుణముల పట్టునను గలదని నేను స్వయముగా నెఱుఁగుదును. ఈయనకు జిన్నతనమునుండియు నాంధ్రకవనముచెప్ప నలవాటుగలదు. అందలి లక్షణరహస్యముల నిటీవలననగా యల్.టి. పరీక్షకువచ్చినపుడు నాయొద్ద నభ్యసించెను. ఇటీవల 'వేంకటేశ్వరా' యను మకుటముతోడను, 'రాజేశ్వరి' యను మకుటముతోడను రెండు శతకములను వ్రాసియున్నారు. ఇవిరెండును భక్తిరసపూరితములై మిక్కిలి భక్తుల కుపయుక్తములుగానున్నవి. ఆంధ్రాంగ్ల భాషలలో మంచి ప్రజ్ఞగలిగి యసమానమైన శాంత్యాదిగుణసంపత్తిగలిగి శోభిల్లు నిట్టి యుపాధ్యాయుని పైకొన్న స్కూలుకదృష్టము. వర్ణనీయమని నాముఖ్యాభిప్రాయము.

చెళ్ళపిళ్ళ వేంకటశాస్త్రి,
శతావధాని.

బ్ర॥ వాజపేయయాజుల రామసుబ్బారాయఁడుగారు. వీరిని నేను జాలకాలమునుండి యెఱుంగుదును. బాల్యమునుండియు వీరు మంచినడవడికలవారు. సర్వదా విద్యావ్యాసంగముతప్ప వీరికే యితర వ్యాసంగములులేవు. కష్టపడి చదివి పట్టపరీక్షం గృతార్థులగుటయే కాక మంచికవిత్వముచెప్పనేర్చినారు వీరికవిత్వము మృదుమధురముగానుండును. వీరు విద్యార్థులకు సుబోధకముగా విద్య నభ్యసింపఁ జేయఁగలరు. వీరిస్వభావము మంచిది. సత్కులప్రసూతులు. వీరి కాయురారోగ్యభాగ్యములు పరమేశ్వరుఁడనుగ్రహించుగాక.

శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రి,
రాజమంద్రి,
3—4—29.

TESTIMONIAL BY
CHILAKAMARTY LAKSHMI NARASIMHAM GARU.

I have known Mr. V. Ramasubbarayudu for many years. He is a graduate and underwent training in the Local Teachers' College. He is well versed in Telugu also and can write good poetry. He will be a very useful hand to teach Telugu Composition and Translation for the High School classes in addition to English and History. He is an industrious and intelligent Young man with an excellent character.

RAJAHMUNDRY,
26—7—27. Chilakamarty Lakshmi Narasimham.

శ్రీ వాజపేయయాజుల రామసుబ్బారాయుడు బి.యె. గారు రచించిన వేంకటేశ్వరశతకము, రాజరాజేశ్వరీశతకమును నేను చూచినాడను. కవిత్వము మృదుమధురముగాను, భక్తిరసభరితముగాను, శాన్త్యాదిరసయుక్తముగాను నున్నది. వీరును శమదమాది గుణసంపత్తి గలవారు. వీరికి ఈశ్వరుడు ఆయురారోగ్యైశ్వర్యములనిచ్చుగాక.

కొల్లాపురం,
19—2—31.

చక్రవర్తి కవితార్కికసింహం,
గోపాలాచార్యులు,
శ్రీ జటప్రోలు సంస్థాన పండితులు.

I am glad to testify to the character and abilities of Mr. V. Ramasubbarayudu of Kovvur, who had been my fellow tutor for about a year in the service of the Zamindar of Teleprole. He is an efficient and earnest teacher who has always the best interests of his pupi at his heart. He is a good poet and scholar in Telugu.

His general character leaves nothing to be desired. I wish him every success in life.

PADMA VILLA,
Ootacamand,
19—4—28.

M. RAMARAO,
Principal Tutor
and Retired Headmaster.

శ్రీ

శ్రీమజ్జటప్రోలు సంస్థానాశ్రితులై రాజకీయ విద్యాశాలా ప్రధానోపాధ్యాయ పదవి నధిగమించిన వాజిపేయయాజుల రామ సుబ్బారాయుడుగారు ఆంగ్లవిద్యయందు పట్టభద్రులయ్యును, ఆంధ్ర భాషాభిమానులై, బుద్ధిప్రతిభాదులచే నాంధ్రగ్రంథ రచనాసామర్థ్య మును సంపాదించిరి. సత్కులప్రసూతులైన వీరికియ్యది కీర్తిదాయ కంబై యున్నయది. అందు వీరు రచించిన శ్రీరాజరాజేశ్వరీశతకము, శ్రీవేంకటేశ్వరశతకమును నేను స్థాలీపులాకన్యాయమున చూచితిని.

ఇయ్యవి వీరి ఆస్తికతను భక్తిభావమును వైదుష్యమును వెలి బుచ్చుచున్నవనుట పునరుక్తము.

వీరికింగల యాంధ్రభాషాభిమానమును వృద్ధిపఱచి శ్రీ శ్రీ జగ దీశ్వరుండు రక్షించుగాక.

వనం సీతారామశాస్త్రి,
శ్రీ జటప్రోలుసంస్థాన విద్వాన్.
25—2—31.

ఆరోగ్య వేంకటేశ్వర శతకము, ఆరోగ్య రాజరాజేశ్వరీ శతకము.

ఇయ్యపి వాజపేయయాజుల రామసుబ్బారాయుఁడు బి. యే. గారిచే రచింపఁబడిన గ్రంథములు. స్వకళత్ర పుత్ర భూయిష్ఠమగు తత్కుటుంబమున కనారోగ్యమేర్పడుటయు, వేంకటేశ్వర రాజరాజేశ్వరీదేవతల సంబోధించుచు నారోగ్యమిండని చేసిన వేఁడికోలే యీ శతకద్వయము. ఈయారోగ్యమార్గముకింకవీంద్రఘటాపంచాననులగు శతావధాని శ్రీ చెళ్ళపిళ్ళ వేంకటశాస్త్రిగారిచేఁ బ్రదర్శితము. వారు కుమారునకారోగ్యము తప్పినందులకై చింతిల్లుచుఁ గామేశ్వరిపైఁ గొన్నివందలపద్యములు వ్రాసి తుదకబ్బాకు నారోగ్యవంతుని జేసుకొని యుండిరి. ఆరోగ్యకామేశ్వరియను తద్గ్రంథము మాయభినవ సరస్వతిలోనే ప్రచురింపఁబడియున్నయది. ఈయారోగ్య వేంకటేశ్వర రాజరాజేశ్వరీశతకముల నావేంకటశాస్త్రిగారే సరిచూచి సదభిప్రాయము గూడ నిచ్చియున్నారు. రామసుబ్బారాయఁడుగారి సుగుణగణమును గొనియాడుచు నట్టి మహనీయునిచేతనే సదభిప్రాయ మొసఁగఁబడిన యీశతకములుచాల బాగుగానున్నవని నాయభిప్రాయము తెలుపఁ పిష్టపేషణముకాకమానదు. కావున నిట్టి శతకయుగళ సమర్పణకైన పరితుష్టితో శ్రీవేంకటేశ్వర రాజరాజేశ్వరీదేవతలు రామసుబ్బరాయుఁడుగారి కుటుంబమున కారోగ్య భాగ్య మనుగ్రహింతురుగాయని ప్రార్థించుచు విరమించుచున్నవాఁడను.

జానపాటి పట్టాభిరామశాస్త్రి,
శతావధాని,
ఎడిటరు అభినవసరస్వతి,
జానపాడు, గుంటూరుజిల్లా.
25—2—31.

NIZAM COLLEGE,
Hyderabad–Deccan.
26—2—1931.

I have known Mr. V. Ramasubbarayudu, B.A. for the last twelve years and had occasion to know him at close quarters. He is a self-made young man of remarkable perseverence and has a great capacity for hard work. His interests are many-sided but his field of specialisation lies in Telugu, Sanskrit and Pali. He is one of the very few Pali Scholars in the Madras Presidency and is a poet in Telugu. It is a great pity that he is not able to make use of his talents in that direction. But I find that he still takes a live interest in these languages and hope that he will have opportunites to make use of his knowledge of these languages. He is a diligent young man of excellent character. I wish him the best success in life.

J. C. KAMESVARA ROW D. S. C.

శ్రీరామసుబ్బారాయుఁడుగారితో నేను కొల్లాపురమునకు వచ్చినదిమొదలు చక్కఁగా పరిచయముగలవాఁడను. వీరిచే రచియింపంబడిన శ్రీవేంకటేశ్వర రాజరాజేశ్వరీ శతకముల రెండింటిని స్థాలీపులాకన్యాయముగా చూచినాఁడను. వీరికవితామాధుర్యము, కవిత్వమునందు పాండిత్యముగలవారే యెఱుంగుదురు. ఇతరులు సాధారణముగా భావింపకూడదు. ఇందుగల భక్తిసాంఖ్యాదులను వినినదిమొదలు మాకుగల యానందమిట్టిదని వ్రాయుటకు నలవికాదనుట నిస్సందేహము. ఇట్టి సద్భక్తి కవితా వినయాది గుణ పరిపూర్ణులగు యీసుబ్బారాయకృత శతకద్వయ మాచంద్రార్కస్థాయిగా ప్రకాశించుగాత.

ఇట్లు కోయల్ కందాళై అణ్ణన్,
రాజగురు కృష్ణమాచార్యులవారు, విద్వాన్,
శ్రీ జటప్రోలు సంస్థానం.
25—2—31.

శ్రీ సత్పరదేవతాయైనమః.

శ్రీరస్తు. చి॥ వా॥ రామసుబ్బారాయుఁడుగారికి—

ఆశీర్వాదపద్యము

మ. లలి నిన్నున్ మఱి నీకళత్రము మహాలక్ష్మిన్ సుతున్ వేంకటే
శుల సత్కారుణికత్వ మొప్పఁగ సంశుద్ధాంతరంగమ్ముతోఁ
జలనమ్మెన్నఁడు లేని సౌఖ్య మిడి నిచ్చల్ రోగమన్నాట ద
వ్వులకు న్నెట్టి యనుగ్రహింతు రల శంభుం డంబయున్ బుత్రులున్.

చెళ్లపిళ్ల వేంకటశాస్త్రి, శతావధాని
కడియం.

శ్రీరస్తు

ఆశీర్వచనము

సీ. అనులవిద్యాయుతంబగు నా వివేకంబు
వినయమ్ముఁ బేర్మితోఁ గనినయట్లు
సౌభాగ్యవతియైన సహధర్మచారిణి
యమ్మహాలక్ష్మియుం దాప్తులలర
వేంకటేశ్వరుఁ డనఁ బ్రియనందనుని గంటి
బహుతపముల మహాఫలమువోలె
నీ కుమారుఁడు కళాన్వితమతిసౌమ్యుఁడై
బుధుఁడయి గురుఁడయి పొగడు గాంచి

ఆ. వాజపేయయాజవంశ వసంతుఁడై
వన్నె వాసిగాంచి వరలుఁగాత
సుతసతీయుతముగ శుభము నీ కగుగాక
సుజనగేయ రామ సుబ్బరాయ!

డాక్టరు చిలకమర్తి లక్ష్మీనరసింహాము
రాజమహేంద్రవరము

బ్రహ్మశ్రీ వేమూరి విశ్వనాథశాస్త్రి యం. యె. యల్. టి. గారి

ఆ శీ ర్వా ద ము

శ్రీయుత రామసుబ్బారాయుఁడుగారు నాకు చిరపరిచితులు దేహారోగ్యముకొరకు దైవారాధనతో తృప్తి చెందెడివారీకాలములో అరుదు. ఇట్టి దైవభక్తిపరవశులగు రామసుబ్బారాయుడు గారిని వారి కుటుంబమును శ్రీ వెంకటేశ్వరస్వామి యవ్యాజప్రేమతో రక్షించుగాక.

అ భి నం ద న ము

బ్రహ్మశ్రీ రామసుబ్బారాయుడుగారికి

మిత్రమా!

గీ. కృతులు రాజేశ్వరీ వెంకటేశ్వరశత
కములు, యుష్మదర్పితములు గాంచినాఁడ
నందు నవనీతకోమలంబై రహించు
నీదు హృదయాంబుజంబె వర్ణితమయయ్యె 1

గీ. తెగకతీరనిరుజలు బాధించునప్పు
డౌషధము లౌపచారికంబగును కాని
దేవతాసేవ యమృతమై దేజమిచ్చు
దీకు గలభక్తి శ్రీరామ రక్షసుమ్ము. 2

గీ. విశ్వమంత యద్దమునఁ గన్పించునట్లు
శతకములఁ దోఁచు నీదు సంసారసరణి
శైలి ధారాళమగుచుఁ బేశలత మించు
"సుకవి" వనఁదగుదువు రామసుబ్బరాయ! 3

గీ. సరసజనమౌళి "అప్పయశాస్త్రి" గారల
రమతికలేని మా మిత్రుఁ డగుచునుండ
మనకు సాభ్రాత్రిగుణమూధి యెనయుటేమి
చోద్య మియ్యెడ నో రామసుబ్బరాయ!

గీ. కలశపాథోధికరణి నిర్మలత వెలసి
యలఘుతరకీర్తి సంపదలావహిల్లి
వాజపేయయాజుల ఘనవంశ మెప్పు
డారవి సుధాకరము ధాత్రినతిశయిల్లు. 4

మ. లలితాకారుని నీ కుమారుని మహాలక్ష్మిన్ దయార్ద్రాంగిని,
ర్మలచిత్తున్ నిను రామసుబ్బసుకవిన్ బ్రఖ్యాతు రాజేశ్వరీ,
కలికాలాధిప వేంకటేశ్వరకటాక్ష శ్రీలు లాలించుతన్
బలమారోగ్యముదారసంపదలు సౌభాగ్యంబుఁ జేకూర్చుచున్. ౫

డి. రాజశేఖరం
కవిసింహ, ఆశుకవిపంచానన
వైస్ ప్రెసిడెంటు తాలూకాబోర్డు
ప్రహ్లాదనందిని ముఖ్యసంపాదకులు
ప్రొద్దుటూరు, కడపజిల్లా.

ఆశీర్వాదము

1 ఉత్సాహము. వాజపేయయాజి సాన్వవాయ! రామసుబ్బరా
యా! జనార్దనుండు యుష్మదర్ధదేహ లక్ష్మమున్
తేజమొసఁగి మనుపఁగలఁడు దీర్ఘకాలమువ్విధం
బోజ నీదు ముద్దుతనయునోము వేంకటేశ్వరున్.

ఉ. ఆయురుపేతయౌచు భవదంగనయింకను సంతుగాంచెడిన్
ధీయుతుఁడౌచు నీ సుతుఁడు తేజరిలంగలవాఁడు డెందమం
దేయదొ బెంగఁబెట్టుకొని యేలతపించెదవయ్య రామసు
బ్రాయ! భజింపుమీశ్వరుని రక్షణసేయు భవత్కుటుంబమున్. 2

క. సూచింతు దుర్గ్రహాచారము
చూచి మనీషులు ఫలంబు క్షోణీస్థలమం
దాచతురాననుని వినా
యేచతురుఁడు నిర్ణయించు నిదియిట్లనుచున్. ౩

జానపాటి పట్టాభిరామశాస్త్రి, శతావధాని
జానపాడు, గుంటూరుజిల్లా.

I have known Mr. V. Rama Subbarayudu, B.A., for the last twenty years. From my personal knowledge of him, I can testify with confidence that he is a promising young man choke full of life and activity with many noble qualities of head and heart and with remarkable powers of patience and perseverance, which contributed not a little to his success in life, despite many obstacles due to the proverbial dispute between Lakshmi and Saraswati. His conduct and character have uniformly been excellent.

Since he graduated, he cultivated his vernacular to an extent which is amazing, while at the same time, discharging his duties as a teacher in the Jetaprole Samastanam in a way which won for him the good will and esteem of his pupils and his superiors.

He has lately published "Sri Venkateswara and Raja Rejeswari Satakams," poems exhibiting fine religious fervour and piety of a pathetic soul offering prayers to the deities and brightly written in such an easy, chaste and felicitious style that one cannot grudge the author his meed of praise. They deserve to be widely read by all Bhaktas.

I am hopeful that such a deserving votary of Saraswati will, ere long, win his spurs in the field of Telugu Literature by persevering in the path he has so well chosen.

May God shower his choicest blessings on him!

Rajahmundry,
21—4—31

P. V. SUBBA RAO, B.A., L.T., B.L.